

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 5 మే 2025 13 పేజీలు

# వేసవి వేళ..
# జాగ్రత్తలు తప్పనిసరి..



సూర్య, కాల్వశ్రీరాంపూర్



- అలసత్వం వహిస్తే.. ఆస్పత్రి పాలే..!
- వృద్ధులు, చిన్నారులు తస్మాత్ జాగ్రత్త.
- ఆకుకూరలు తినాలి
- నీటి శాతం ఉన్న ఆహారం మేలు



## మావోయిస్టులతో
# మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

- చర్చల ప్రసక్తే లేదు...తుపాకీ వీడాల్సిందే
- రేవంత్ రెడ్డి సర్కార్ కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?
- కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం
- రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

"మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.ఆదివారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు.అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి

## ప్రశాంతంగా జరిగిన నీట్ పరీక్ష

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూర్య జగిత్యాల ప్రతినిధి 2లో



## మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



# వేసవి వేళ... జాగ్రత్తలు తప్పనిసరి...

**సూర్య, తాల్వశ్రీరాంపూర్**

వేసవికాలం వచ్చేసింది.. ఎండలు మండే వేళ జాగ్రత్తలు పాటించకపోతే ఆరోగ్యంపై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది.. భానుడు భగభగ మండుతూ.. విలయ తాండవం చేసే ఈ తరుణంలో అలసత్వంగా ఉంటే మాత్రం ఆసుపత్రి పాలు కావాల్సిందే.. ఎండలు పెరగడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు తస్మాత్.. జాగ్రత్తగా ఉండాల్సిందే... వేసవికాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే రానున్న మే నెలలో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉండడంతో మరింత అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది..

**- వడదెబ్బతో పెరుగుతున్న మరణాలు...**

ఎండలు పెరగడంతో పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ వేసవి కాలంలో వడ దెబ్బకి గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. వేసవి ఎండలతో వడదెబ్బ తగిలి వాంతులు, విరోచనాలతో నీరసించిపోయి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వేడిమి నుంచి ఉపశమనంతో పాటు ఎలాంటి ప్రమాదం రాకుండా చూసుకోవచ్చు.

**- జాగ్రత్తలు అవసరం..**

వేసవి కాలంలో తప్పనిసరి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు సెలవు దినాలు తమకు అనుకూలంగా ఉంటాయని చాలా మంది ప్రయాణాలు ఎక్కువ చేస్తుంటారు. కొందరు అదే పనిగా ఎండలో తిరుగుతూ వడదెబ్బకు గురవుతారు. కొన్నిసార్లు వడ దెబ్బ వల్ల ప్రాణాలను కోల్పోయే పరిస్థితులకు దారి తీస్తాయి. అందుకే ఆరోగ్యం పట్ల ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుంది. ఈ వేసవికాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఎండ తీవ్రత నుంచి బయటపడవచ్చు.

**- వేడి చేసే ఆహారానికి దూరంగా ఉండాలి.**

ముఖ్యంగా వేడి చేసే ఆహారానికి దూరంగా ఉండాలి. మసాలాలు తగ్గించాలి. వేసవిలో సహజంగా ప్రతి ఒక్కరూ సుమారు రోజుకు 7-8 లీటర్ల నీరు తాగాలి. మట్టి కుండలోని చల్లటి నీరు త్రాగడం ఆరోగ్యకరం. నీరసంగా ఉంటే కొబ్బరి నీరు తాగడం, నిమ్మ రసం, పంచదార, ఉప్పు కలిపిన నీళ్ల తాగడం మంచిది. ఎండలో బయటకు వెళితే మాత్రం తప్పనిసరిగా గొడుగు తీసుకెళ్లాలి. దీనితోపాటు మంచినీళ్ల బాటిల్, తలకు టోపీ తప్పనిసరిగా తీసుకెళ్లాలి.

**- ఎండలో వెళితే రక్షణ తప్పనిసరి.**

ప్రధానంగా ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. అలాగే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు ఉండేలా చూసుకోవాలి. ఈ వేసవిలో శరీరం నుంచి ఎక్కువ నీరు బయటకు వెళుతుంది. దీని వలన త్వరగా నీరసం వస్తుంది. ఈ సమస్యను అధిగమించాలంటే ఎక్కువగా నీరు ఉన్న పదార్థాలను తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో విటమిన్లు సమృద్ధిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వేసవిలో ఏది పడితే అది ఎక్కువగా తినకూడదు. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది.

**- వృద్ధులు, చిన్నారులు జాగ్రత్త.**

ఈ వేసవిలో ఎండలు అధికంగా ఉన్న సమయంలో ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు, వృద్ధులకు ఎండదెబ్బ తగిలే అవకాశం ఎక్కువ. వేసవిలో ఈ జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా వేసవిలో నూనె పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండటం మంచిది. ఇంటా బయట కూడా నూనెతో తయారవుతున్న పదార్థాలు తినడం పూర్తిగా తగ్గించడం శ్రేయస్కరం. వృద్ధులు, చిన్నారులు ముఖ్యంగా ఉదయము సాయంత్రం మాత్రమే బయటకు వెళ్లాలి. తరచూ తగినంత నీటిని తీసుకోవాలి. ఒంటరిగా కాకుండా ఇతరులతో బయటకు వెళ్లాలి.

**- ఆకు కూరలు, నీటి శాతం ఉండే పండ్లు.**

పోషక విలువలు ఉండే ఆకు కూరలను ఉదయం తేలికపాటి పదార్థాలను, నీటి లభ్యత ఎక్కువగా ఉన్న పండ్లు ఫలాలను తీసుకోవాలి. వేసవిలో కొందరు అదే పనిగా టీ, కాఫీ తాగుతుంటారు. ఇది మంచిది కాదు. వీటి స్థానంలో రాగి జావ చాలా మంచిది. నీరు ఉండే ఫలాలు కర్బూజా, పుచ్చకాయ, ఈత కాయలు, తాటి ముంజలను ఎక్కువగా తీసుకోవాలి. శీతల పానియాలకు బదులు కొబ్బరి నీరు, నిమ్మకాయ రసం తీసుకోవడం ఉత్తమం. మజ్జిగ అన్నం తీసుకోవడం అలాగే పలచని మజ్జిగలో నిమ్మరసం, ఉప్పు వేసుకొని తాగడం మంచిది. ఇది పిల్లలు, పెద్దల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఏసిలు, కూలర్లకు బదులు ఇంటి తెరలను వాడటం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే ఇంట్లో వాతావరణం చల్లగా ఉండేలా చూసుకోవాలి. కనీసం రోజుకు నాలుగు నుంచి ఐదు లీటర్ల మంచినీళ్లను తీసుకోవాలి. ఆహారంలో తగినంత ఉప్పు, నీరు ఉండాలి. ఎండలో బయటికి వెళ్లేవారు కళ్లద్దాలను అందుబాటులో ఉంచుకోవాలి. బయటకి వెళ్ళాలంటే సమయాన్ని ఎంచుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే బయటకు వెళ్లాలి. ఈ వేసవిలో ముఖ్యంగా పసి పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. మే నెలతో పాటు పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే వరకు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిందే.

# మావోయిస్టులతో... మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

**(మొదటి పేజీ తరువాయి)**



పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేధం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? అని అన్నారు.కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసు కునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశా రు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపే శారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్థిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్ధిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు అని అన్నారు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు అని అన్నారు .కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు అని అన్నారు.

## ప్రశాంతంగా జరిగిన నీట్ పరీక్ష

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నీట్ పరీక్ష ప్రశాంతంగా సాగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. నీట్ పరీక్షను ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన నీట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. జిల్లాలో మొత్తం 758 విద్యార్థులు పరీక్షలు రాశారని, మొదటి సెంటర్లో 480, రెండవ సెంటర్లో 278 ఎగ్జామ్ రాశారని తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మొదటి పరీక్ష కేంద్రంలో 13 మంది ఆబ్సెంట్,రెండవ పరీక్ష కేంద్రంలో ఐదుగురు ఆబ్సెంట్ అయ్యా రని,మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. విద్యార్థులు మొత్తం 740 మంది పరీక్ష రాశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కొడిమ్యాల తహసిల్దార్ రమేష్ సీఐ, ఎస్సై లు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు పట్టుదలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- **అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలి..**
- **గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి..**
- **జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
- **హాజరైన ప్రముఖ సినీ నటి రెజీనా కసాండ్రా**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సహనానికి.. ఓర్పుకు మహిళలు మారుపేరూ అని, క్రమశిక్షణ పట్టుదల కృషి కఠోర శ్రమతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.డెమోక్రటిక్ సంఘ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఉన్న వీ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం గ్రామీణ మహిళ నాయకత్వ కార్యక్రమం కింద మహిళా సంఘం వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రముఖ నటి డెమోక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త ఎంఆర్ఎస్కే చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న మహిళలు సమస్యలపై చక్కగా మాట్లాడాలని, వారు చెప్పిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళలు అవకాశాలను అందిపుచ్చు కోవాలనీ, అప్పుడే నాయకులుగా రాణిస్తారని తెలిపారు. లక్ష్యసాధనకు నిరంతరం శ్రమించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలతో ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మహిళలు కృషి చేయాలని, ప్రైవేట్ పాఠశాలల పంపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను, మహిళా నాయకత్వాన్ని పెంపొందించడానికి లాభాపేక్షలేకుండా డెమోక్రటిక్ సంఘ సంస్థ కృషి చేయడం అభినందనీ యమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆ సంస్థ గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడం శుభ పరిణామమని తెలిపారు. డెమోక్రటిక్ సంఘ సంస్థ ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు సైతం ప్రభుత్వం తరపున తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీరికి సైతం స్కూల్ యూనిఫామ్ లు కుట్టే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రముఖ నటి డెమోక్రటిక్ డెమోక్రటిక్ సంఘ సహ వ్యవస్థాపకురాలు రెజీనా కాసాండ్రా, సంస్థ వ్యవస్థాపకుడు ఎంఆర్ఎస్కే చైతన్య మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అంటే స్టేజి మీద మాట్లాడడం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ఎదిరించడం తోపాటు సమస్యలపై గల మెత్తడమే లక్ష్యంగా మహిళలు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని వారిలో చైతన్యం నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాల రూపొందిస్తున్నామని తెలిపారు. మహిళలకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా తమ సంస్థ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. మహిళ నాయకత్వం మార్పుకు మార్గదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన దాదాపు 25 మంది మహిళా సంఘాల ప్రతినిధులు వివిధ సమస్యలు పలు అంశాలపై మాట్లాడారు. మహిళలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. సంస్థ ఫౌండర్ చైతన్య సినీనటి రెజీనా కసాండ్రా తదితరులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డెమోక్రటిక్ సంఘ ట్రస్ట్ ప్రియ రాజీవ్, ప్రతినిధి షేక్ ఆయూబ్ అడిషనల్ డి ఆర్ డిఓ సునీత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- శాత్రాజుపల్లిలో రూ. కోటి 43 లక్షలతో యుపిహెచ్సి నిర్మాణంకు శంకుస్థాపన**

**సూర్య, వేములవాడ**

ప్రజలకు మెరుగైన కనీస సౌకర్యాలు, వైద్యం అందించడమే ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో రూ. కోటి 43 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యుపి హెచ్ సి) నిర్మాణానికి ఆదివారం ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన చెసి అనంతరం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. శాత్రాజ్ పల్లి చాలా చైతన్యవంతం కలదని, .ఎందరో ప్రభుత్వ ఉద్యోగులను అందించిన చరిత్ర దీనికి గలదని గుర్తు చేశారు. అనాడు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చెస్తూ ముందుకూ పోతున్నామని స్పష్టం చేశారు. శాత్రాజ్ పల్లిలో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ ప్రాంతం వైద్యానికి హబ్ గా ఏర్పడుతుందని వివరించారు. ఎవరు అడగకున్నా ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు



చేయడం జరిగిందని వెల్లడించారు. సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ. 12 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని విప్ తెలిపారు.

**- విప్ ప్రత్యేక చొరవతోనే...**

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో హెల్త్ సెంటర్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**- సుందరీకరణ పనులకు శంకుస్థాపన**

వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బస్టాండ్ నుండి చెక్ డ్యామ్ వరకు, మిగిలిన బండ్ అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. తిప్పాపూర్ నుంచి మూలవాగు ఎడమ వైపు రూ. 80 లక్షల తో సుందరీకరణ పనులను ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఒక ఆహ్లాదకమైన వాతావరణం కల్పించేందుకు నేడూ శంకుస్థాపన చేయడం జరిగిందని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పెద్ద పీట వేశామని ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి సలహాలు సూచనల మేరకే పనులకు శ్రీకారం చుట్టాలు ఉన్నామని వివరించారు. రాజన్న గుడి చెరువులోకి మురుగు నీరు కలవకూడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు

**- 25 సంవత్సరాల తర్వాత తీపి గుర్తులకు తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చిన విద్యార్థులు**

**- భావోద్వేగా దృశ్యాలు - పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**- 25 ఏళ్ల తర్వాత కలసిన మిల్లెన్నియం బ్యాచ్ స్నేహబంధం**

**సూర్య,ముస్తాబాద్**

1999–2000 సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని.. చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల అనంతరం ఆదివారం కలుసుకొని ఆత్మీయత పంచుకున్నారు. మనం పాతిక సంవత్సరాల తరువాత ఎలా ఉంటాము, ముసలి తనం వస్తే మన ముఖం ఎలా ఉంటుంది. చిన్నపుడు నాతో గోలీలు ఆడుకున్న అజేయ్, సంతోష్, శ్రీనివాస్, కుమార్ ఇపుడు ఎలా ఉండి ఉంటారు. అప్పట్లో నేను రోజూ ఆటపట్టించిన రాణి, రింగుల జుట్టు రోజా ఇంకా అలాగే ఉందా.. ఇలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తుంటారు. ఎందుకంటే ఇవన్నీ బాల్య జ్ఞాపకాలు. ఇప్పుడు కొన్ని ఏఐ యాప్‌లు వచ్చాయి. వాటిలో మన ఫోటో అప్‌లోడ్ చేస్తే భవిష్యత్‌లో మనం ఎలా ఉంటామో చెప్పేస్తాయి. ఇలాంటి యాప్స్ ఎన్ని



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదివి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో

వచ్చినా.. అప్పటి స్నేహితులు అందర్నీ కలిసి వారితో ముచ్చటిస్తూ.. అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటుంటే.. ఆ అనుభూతి వర్ణణాతీతం. అందుకే ఇప్పుడు రీ యూనియన్ పేరుతో బాల్య మిత్రులు, ఒకే చోట చదువుకున్న వ్యక్తులు కలసి గెట్ టూ గెదర్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. తాజాగా అలాగే 10వ తరగతి వరకూ కలిసి చదువుకున్న విద్యార్థులు అందరూ పాతికేళ్ల తరువాత కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధురస్మృతులు గుర్తు చేసుకున్నారు. తమ భవిష్యత్తును తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు. ఈ రీయూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.

స్థిరపడిన వారంతా పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఒక్కసారిగా తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయారు. పాత స్నేహితులు అందరూ ఒక్క సారిగా కలవడంతో తమ ఆనందాలకు అవధులు లేకుండా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆత్మీయ సత్కారం చేసారు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఉల్లాసంగా గడిపిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ బరువెక్కిన హృదయాలతో తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.

## పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం..

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండలం వెంకట్రావుపల్లి హైస్కూల్లో ఆదివారం 2007–2008 సంవత్సరంలోని పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ టి సత్యనారాయణ స్టాఫ్ అందరు ఆధ్వర్యంలో ఎర్ర నాగార్జున, బూర్గుల మహేందర్, నల్లాల అజయ్ ,కొండ రోజా, వసుంధర మనోహర్, నాగరాజు, శ్రవణ్, కుస నాగరాణి ,వెంకటేష్, సంతోష్ ఈ గెట్ గెదర్ కార్యక్రమంలో వారి తోటి విద్యార్థి కళ్లెం కాశీరాం కొత్తపేట కూతురు క్యాన్సర్ రావడం వలన క్లాస్ మెంట్ అందరు కలిసి



25వేల రూపాయలు డొనేషన్‌గా ఇవ్వడం జరిగింది. వారు కూతురు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాము.

## రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర సైబర్ క్రైం అడిషనల్ ఎస్పీ

**సూర్య, వేములవాడ**




శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం రాష్ట్ర సైబర్ క్రైం అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసుకున్నారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు వేదోక్త ఆశీర్వాదం చేసి, ప్రసాదం అందజేశారు.

## వెంకట్రావుపల్లే గ్రామస్థులతో మాజీ ఎమ్మెల్యే 'రసమయి' కాసేపు ముచ్చట

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామంలో మండుటెండలో పగటిపూట మర్రి చెట్టు కింద సేద తీరుతున్న పెద్ద మనుషులు, యువకులను చూసి అటుగా వెళుతున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆగి వారితో కాసేపు ముచ్చటించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సార్ బాగున్నామని చెప్పారు. మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డిలున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25 సంవత్సరాల క్రితం 1999–2000 విద్యా సంవత్సరములో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు వాట్సాప్ వేదికగా ఒకరినొకరు పరిచయాలు పెంచుకొని పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని గురువులతోపాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరపురానిదని పేర్కొన్నారు.

## తురక కాశ మండల కమిటీ ఏకగ్రీవం...

**- తురక కాశ మండల అధ్యక్షుడిగా షేక్ హుస్సేన్..**

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా తూరక కాశ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తురక కాశ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు షేక్ షాదుల్లా అధ్యక్షతన గంభీరావుపేట మండల తురక కాశ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తురక కాశ మండల అధ్యక్షులుగా షేక్ హుస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కరీం, ప్రధాన కార్యదర్శి షేక్ అలీ, కోశాధికారి సలీం, కార్యవర్గ సభ్యులు మోతి, అలీ, హుస్సేన్,సద్దాం లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తురక కాశ మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ తూరక కాశల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో కుల గణన చేపట్టిన ప్రభుత్వం

**- జువ్వాడి నర్సింగరావు**

సూర్య మెట్‌పల్లి

దేశానికే రోల్ మోడల్‌గా కుల గణన నిలిచిందని,దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగనన చేపట్టడంతోనే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టెందుకు ముందుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు.పట్టణ, మండలంకు చెందిన 18 మందికి 7.28 లక్షలు మంజూరు కాగా సంబంధిత చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రం లో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కోరుట్ల నియోజకవర్గంలో దాదాపు మూడు కోట్ల వరకు సీఎం సహాయనిది చెక్కులు



పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు పక్క ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సహాయం అందిస్తుందన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇందులో కోరుట్ల పట్టణం కు 620, మెట్‌పల్లి పట్టణంకు 560, నియోజకవర్గంలోని మిగతా గ్రామాలకు 20 నుండి 30 ఇళ్ల వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు కట్టించడంలో పూర్తి విఫలమైందని విమర్శించారు. అడపదడప డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి చేతులు దులుపుకున్నారే తప్ప పేదలకు పక్క ఇండ్లు నిర్మించలేదని అన్నారు. చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం ప్రాణాలికబద్ధంగా పథకాలు ప్రవేశపెడుతుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రాదంతం చేయడం సమంజసం కాదన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ప్రతి నిరుద్యోగికి ఉపాధి అవకాశం లభించి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారాన్నారు. పథకాల అమలు కొద్దిగా ఆలస్యం జరిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, యమ రాజయ్య, భరత్, రవీందర్, రాజేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నవగ్రహ ప్రాణ ప్రతిష్టాపన

సూర్య కోరుట్ల రూరల్

మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శని వారం సాయంత్రం పుణ్యావాచనంతో ప్రారంభమై ఈరోజు గ్రామ పురోహితులు నారంభట్ల భరద్వాజ శర్మ వైదిక నిర్వహణలో నవగ్రహ ప్రాణప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల గ్రామస్తుల సమక్షంలో సాయంత్రం నుండే పూజా కార్యక్రమాలు మొదలై ఈరోజు ముగింపు అయినట్లు తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు. చాలా కాలం తర్వాత ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని దీనికి దాతలుగా కటకం అశోక్,



మొర నరసయ్య, కుటుంబ సభ్యులు మండపం నవగ్రహాల విగ్రహ విగ్రహాలకైంకరయదాతలు పాల్గొన్నారు. ప్రధానం చేయడం జరిగిందని ఈ రోజు ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం నిర్వహణ శ్రీ వీరాంజనేయ కమిటీ సభ్యులు అందరూ అలాగే కొంతమంది దాతలు కలిసి నిర్వహించినట్లు పబ్బ శేఖర్, జంగా సురేష్, మోత్కూరి వెంకటేష్, జంగసామి, దేవేందర్, దశరథం, గజం గంగాధర్, కొంతం రాజం, వన తలుపుల రమేష్, కిరణ్, సిహెచ్ శైలజ, సంపత్, సల్ల మనోజ్, తదితరులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం నుండి విగ్రహాల ఎదుర్కోలు కార్యక్రమంతో ప్రారంభమై జలఅభిషేకం పంచామృత అభిషేకంతో పాటు ధాన్య బలా పుష్పాదితో శయనింపజేసి ఉదయం నుండి యజ్ఞము పూర్ణాహుతితో నవగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం ముగిసిందని గ్రామ తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**- 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు..**

సూర్య మెట్‌పల్లి

పట్టణంలోని శ్రీనివాస గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1999, 2000 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించుకోగా 25 ఏండ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంలో గడిపారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి

సూర్య కోరుట్ల రూరల్

మండలంలోని చిన్న మెట్టుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జువాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గము సస్యశ్యామలంగా పాడిపంటలతో



తులతూగేలా ఆశీర్వదించాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని వేడుకున్నారు, తెలిపారు.

## నేటి ప్రజావాణి యథాతథం

సూర్య జగిత్యాల ప్రతినిధి



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి యథాతథంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి అవగాహన సదస్సుల కారణంగా రద్దు చేయబడిన ప్రజావాణిని తిరిగి ఈ సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజల తమ అర్జీలను సమర్పించవచ్చని సూచించారు.

## రష్ద ఆఫీఫాకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్, ప్రెస్ క్లబ్ ఘన సన్మానం

సూర్య మెట్‌పల్లి



పట్టణానికి చెందిన షేక్ సాజిద్,ఫాతిమాల కూతురు రష్ద ఆఫీఫా 2023 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో 440/433 రాష్ట్రంలో ఐదవ ర్యాంక్ 2024లో రెండవ సంవత్సరం 1000/983 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 8వ స్థానంలో నిలవడంతో పాటు రవీంద్ర బాలికల కాలేజీలో టాపర్‌గా నిలవగా ఆదివారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) ఆధ్వర్యంలో ఆఫీఫాను వేరువేరుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అద్యక్షుడు పుల్ల శ్రీనివాస్ గౌడ్, టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఎం.డి సమియోద్దీన్, కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్, పోనుగాని మహేందర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరికొండ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య కోసం భర్త ఆరాటం..

**- ఇంటిముందు పోరాటం**

**- భార్య ఇంటికి రావటం లేదని భార్య ఇంటిముందు భర్త నిరసన**

**- తనకు ప్రాణహానీ ఉందని చెపుతున్న భార్య**

సూర్య కోరుట్ల ప్రతినిధి




కాలం మారుతుంది.. మారుతున్న కాలం తోపాటు మనుషుల్లో కూడా మార్పు వస్తుంది. ఒకప్పుడు భర్తల ఇంటి ఎదుట భార్యలు ఆందోళన చేయడం మహిళా సంఘాలతో ధర్నాలు చేయడం చూశాం.. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. అన్నట్లుగా ఉంది ఈయన వాలకం.. వివరాల్లోకి వెళితే.. కోరుట్ల పట్టణ కేంద్రంలో ప్రకాశం రోడ్డులో నివసిస్తున్న గాజుల అజయ్ తన భార్య కాపురానికి రావడం లేదంటూ అత్తారింటి ఎదుట మహిళా సంఘాలతో కలిసి ఆందోళనకు దిగారు భార్య కాపురానికి రాకపోగా తన రెండేళ్ల బాబుతో అత్తారింట్లోనే ఉంటుందని, తమ ఇంటికి కాపురానికి రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భర్త గాజుల అజయ్ భార్య శివాని ఇంటి ఎదుట కాపురానికి రావాలని కోరుతూ భార్యను అత్తమామలను ప్రాధేయపడ్డాడు. అజయ్‌తో మెట్టినింటికి కాపు రానికి వెళ్తే తనకు ప్రాణహాని తన అత్తమామలతో ఉందని శివాని తెలి పింది. భార్య కాపురానికి రాకపోవడంతో భర్త మహిళా సంఘాలతో కలిసి ఆందోళన చేసిన ఘటనపై చుట్టుపక్కల జనం ముక్కున వేలుసు కున్నారు. ఈ విషయం ఇలా ఉండగా ఎలాగైనా అజయ్‌తో కలిసి కాపురానికి రావాలని శివానిని మహిళా సంఘాల మహిళలు సముదాయించే ప్రయత్నం చేస్తున్నారు.

# అందుబాటులో ఉండి వినియోగదారులకు సేవలు అందించాలి

## - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఫిల్లింగ్ స్టేషన్‌కు వచ్చే వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉంచి సేవలందించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్ ను స్థానిక నాయకులతో కలిసి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ముందుగా లక్ష్మీనరసింహ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ ఎమ్మెల్యే ప్రారంభించారు.



అనంతరం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు తో పాటు అతిథులను పెట్రోల్ బంక్ నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం పెట్రోల్ బంక్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు పెగడపల్లి మాజీ ఉపసర్పంచ్ జంగా తిరుపతి రెడ్డి, జంగా నరేందర్ రెడ్డి, జంగా మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంకసదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజన వేన సదయ్య, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఉంటున్న పాకిస్తానీయులపై కార్డన్ సెర్చ్ చేపట్టాలి

## - పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకుజిల్లాకేంద్రంలోని కమాన్ చౌరాస్తా వద్ద పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాములో ముస్లిం ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్



జాతీయులకు వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 27నుండి ఈ నిబంధన అమల్లోకి వచ్చిందన్న వారు పర్యాటక, వ్యాపార, ఇతర అన్నిరకాల వీసాలు కలిగిన వారు వెల్లిపోవాలని సూచించారు. దేశంలో పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, అనధికారికంగా ఉన్న వారిని కార్డన్ సెర్చ్ చేపట్టి, అక్రంగా ఉంటున్న వారిపై చట్ట రీత్య చర్యలు తీలుకోవాలని పోలీసులను కోరారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజాం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధుకర్, అంజి, శివసాయి, సురేందర్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొలనూరులో జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య- ఓదెల**

22 సంవత్సరాల క్రితం కొలనూర్ ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆదివారం కొలనూరు జెడ్పి హైస్కూలు ఆవరణలో 2002-2003 బ్యాచ్‌కీ చెందిన పూర్వ విద్యార్థులు ఒక్కటిగా సభ ఏర్పాటు చేసు కొని చదువు చెప్పిన గురువులను రప్పించుకొని పాదాభివందనాలతో మొదలుపెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఒక వేదికపై తమ కలయిక ఏర్పాటు చేసుకోవడం, నాడు విద్యార్థులుగా ఉన్న వారు



నేడు కుటుంబ యజమానులుగా బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఒక వేదిక ఏర్పాటు చేసుకొని కలుసుకోవడం అభినందనీయమని అన్నారు. నిజంగా నేటి కాలంలో ఎంతో బిజీ జీవితంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమని అన్నారు. దానితో పాటుగా నిరంతరం ఒక వేదికతో పలువురికి సహాయ సహకారాలు అందించే అలవాటు చేసుకోవాలని,నాటి స్నేహితులను మరవకుండా నేటి వరకు కాక ఇక ముందు కూడా కలిసి ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సభ వేదికపై ముందుగా ఒకరినొకరు కుటుంబ సభ్యులతో పరిచయాలు చేసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆట పాటలతో హంగామా చేశారు. చదువుకున్న రోజులను మిత్రులను మరువకుండా స్నేహాలను పెంచుకొని మంచి మార్గంలో నడుచుకోవాలని సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల ప్రతినిధులు జంగా కుమార్ రెడ్డి, జంగం భాస్కర్ యాదవ్,కర్రె ప్రభాకర్ రెడ్డి, గిట్ల లింగారెడ్డి, ఓదెల నరేందర్, సుమన్, శ్రీనివాస్, సంధ్య, సుధారాణి, భవాని, కృష్ణవేణి, శిరీష, స్వప్న తదితరులు కృతజ్ఞతలు పాల్గొన్నారు.

## మతంపేరుతో మారణహోమం సృష్టిసే సహించం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

మతంపేరుతో మరణంహోమం సృష్టిసే సహించబోమని భీమా కోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ హెచ్చరించారు.చేర్యాల మండలంలోని వెచగిరి గ్రామం ఎల్లవాస్ నగర్‌కు చెందిన దళిత యువకుడు అజమ్‌ను కట్టిసీ కొట్టి బట్టలు ఇప్ప ఊరేగించిన సంఘటనపై శనివారం విచారణ జరిపి. వెరె గ్రామానికి చెందిన బీజేపీ, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు అజయ్ పై దాడి చేసి జై శ్రీరామ్ అటు నినాదాలు చేస్తూ బట్టలు విప్పి దాడి చేశారని. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భీమా కోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్




మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడి చేస్తే సహించేది లేదు. ఇటీవల కాలంలో కులం, మతం, పేరుతో ఎస్సీ,ఎస్టీపై దాడులు చేస్తున్నారు.దళితుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు, భీమా కోరే గావ్ సేన కార్యకర్తలు ఇట్టి కార్య క్రమంలో మాడిపెలి సాగర్, చొప్పరి సారయ్య, ఇరికి రాజేశ్వరి, యండి ముజీమోదిన్ పాల్గొన్నారు.

## కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం ధూళికట్టలో పద్మనాయక వెలమ సంఘం వారి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పద్మనాయక కల్యాణ మండపాన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్ రావు



తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం సభ్యులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రంగారెడ్డి అధ్యక్షత వహించగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా భగీరథ జయంతిని జరుపుతూ ఆయన చరిత్ర, ఇతివృత్తం సమాజానికి తెలియజేయడం సంతోషదాయకమని అన్నారు. గంగను బువి నుండి దివికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సగర (ఉప్పర) సంఘం జిల్లా అధ్యక్షులు మరుకు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎంజాల సదానందం, కోశాధికారి దేవనూరి తిరుపతి, రాఘవపూర్ గ్రామ సగర సంఘం అధ్యక్షులు గాండ్ల సదయ్య, తాడిశెట్టి శ్రీకాంత్, ఐలి రాజకుమార్, ఐలి సత్యం, గుంటి సారయ్య, ఎంజాల శ్రీనివాస్, ఎంజాల విజయ్, కొడపత్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం....

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని నిట్టూరు ఉన్నత పాఠశాలలో పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు



కుంబాల నిత్యమీన ప్రధమ 584/600, పోతాని ఐశ్వర్య ద్వితీయ 575/600, జంజీరాల రూపప్రియ తృతీయ 562/600, లను వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా స్థాయిలో మా పాఠశాలకు పేరు తీసుకురావడం చాలా గొప్ప విషయం అని మీ యొక్క పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. జిల్లా స్థాయిలో పేరు తీసుకురావడం పట్ల ఏ ఏ పి సి చెర్మన్ ఇ.స్రవంతి విద్యార్థులకు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సి ఆర్ పి కుంభాల సుధాకర్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం

**సూర్య ఓదెల**

కరీంనగర్ లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఓదెల మండల ఉద్యమకారులతో పాటు పెద్దపల్లి నియోజకవర్గ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సమస్యల చర్చించినట్లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట శ్రీనివాస్ రెడ్డి, కందుల సదాసు చర్లపల్లి సురేష్ గౌడ్, పలకల నరసింహారెడ్డి, చింతకుంట వెంకటరెడ్డి, గుజ్జుల పద్మ,నూనె రాజేశం,బత్తుల శంకర్,గోగుల రాజిరెడ్డి, పిడుగు కృష్ణ,దుబ్బల చంద్రకళ, చంటి నరసక్క బింగి రాజు, మద్దెల సంజయ్, బందర్ సుధాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చందుర్తిలో అఖిలభారతవిశ్వకర్మ ఫెడరేషన్ సమావేశం

సూర్య, చందుర్తి.



అఖిలభారత ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో చందుర్తి మండలవిశ్వకర్మల సమావేశం ఆదివారం మండలకేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాఅధ్యక్షులు, రాష్ట్ర ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీరాముల వేణుగోపాలచారి మాట్లాడుతూ విశ్వకర్మలు గత 40 సంవత్సరాల నుండి తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయడం జరుగుతుంది, ఈ పోరాటం లో ఎన్నో బాధలను ఎన్నో అవమానాలను భరిస్తూ విశ్వకర్మలు గత ప్రభుత్వాలతో పోరాటం చేస్తూనే మా హక్కులను సాధించుకుంటున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా అఖిలభారత విశ్వకర్మ ఫెడరేషన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాముల వేణుగోపాల చారి అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన విశ్వకర్మల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో విశ్వకర్మలు పనిచేయడానికి చేతి పనిముట్లే కాకుండా ఈ ఆధునిక కాలంలో ఎలక్ట్రానిక్ యంత్రాలు అందుబాటులో వచ్చాయి, ఆ యంత్రాలను ఉపయోగించడానికి విద్యుత్తు అధిక మొత్తంలో అవసరం ఉంటుంది కాబట్టి మాకు నాలుగో కేటగిరీ కింద విద్యుత్తును ఇవ్వాలని గత ప్రభుత్వాలతో పోరాటం చేశాం, ఆ సమయంలో 5 హెచ్పి వరకు అమలు చేశారు, అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశ్వకర్మల ముందుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ పోరాట ఫలితం, కాసోజు శ్రీకాంతాచారి తన ప్రాణాలను తెలంగాణ రాష్ట్ర సాధనలో అర్పించడం జరిగింది, సమయంలో ఏర్పడిన కెసిఆర్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మమ్ములను పట్టించుకోలేదని, ప్రస్తుతం ప్రభుత్వానికి విశ్వకర్మలు అంతా కలిసి 5హెచ్పి నుండి 20 హెచ్పి ల వరకు అమలు చేయాలని విన్నవించడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 హెచ్.పీలను సాంక్షన్ చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు అన్నారు, మండల విశ్వకర్మలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఫోర్త్ కేటగిరి 20 హెచ్పి యూనిట్లను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్వకర్మలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాథుల కిషన్, రాజేందర్, వీరేశం, రాజులు రవీందర్, శంకరయ్య, రామచంద్రం, శ్రీధర్ తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## వల్భాపూర్‌లో వైభవంగా పోచమ్మ బోనాలు

సూర్య, వీణవంక



వీణవంక మండలం వల్భాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ను ఘనంగా నిర్వహించారు. ఈనెల 11 న జరగబోయే శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవం జరగనుండన ఆదివారం గీత కార్మికులందరూ పోచమ్మ బోనాలను నిర్వహించారు. గీత కార్మికులం దరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం ప్రెసిడెంట్ పెరుమాండ్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు పల్లె స్వామి, దొమ్మటి రాజమల్లు, తాళ్లపెల్లి సమ్మయ్య, మోటపోతుల లక్ష్మయ్య, బుర్ర రాములు, తాళ్ల పెల్లి శ్రీనివాస్ (ఆర్టీసీ), తాళ్లపల్లి మహేందర్, దొమ్మటి శ్రీనివాస్, రావుల రాజు, కొయ్యడ సదానందం, దొమ్మటి రాజు, మోటపోతుల సమ్మయ్య, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, దొమ్మటి మధుసూదన్, గీత కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామ దేవాలయ ధ్వజస్తంభ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఆహ్వానం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని పాతవా డలో ఈనెల 23న శ్రీ సీతారామచ ంద్ర స్వామి దేవాలయంలో జరిగే ధ్వజ స్తంభ ప్రతిష్టకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ కుమార్‌ను దేవా లయ ధర్మకర్తల మండలి ఆహ్వానించారు. ఆదివారం కరీంనగర్ లోని మంత్రి స్వగృహంలో ధర్మకర్తల మండలి వెళ్లి ఆయనను సాదరంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి సైతం హాజరవుతున్నార ని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్, ఆలయ అర్చకులు చెరుకుపల్లి శ్రీధరాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు అరుణ్, శ్రావణ్ కుమార్, గంగిశెట్టి రాజు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ లో ఆదివారం కోతుల దాడిలో ఒక మహిళ తీవ్రం గా పట్టణంలోని విద్యానగర్ లోని మూడో రోడ్ లో ఆదివారం కోతుల మంద భారీ సంఖ్యలో తిరుగుతూ పుల్లూరి త్రివేణి అనే మహిళను తీవ్రంగా గాయపరిచింది. పట్టణంలోని పలు ప్రాంతాలలో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రా ంతులకు గురిచేస్తున్నాయి. ఇండ్లలోకి వెళ్లి ఇంట్లో ఉన్న సామానును చింద రబంధర చేయడమే కాకుండా అడ్డువచ్చిన వారిని కొరకడం, గాయ పర చడం చేస్తున్నాయి. రోడ్లపై, చెట్లపై ఎక్కడపడితే అక్కడ కోతుల గుంపు లు ఉంటుండడంతో ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు కోతులతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చాలని కోరుతున్నారు.

## భగీరథుడి అడుగు జాడల్లో నడవాలి

సూర్య, వీణవంక



ప్రతి ఒక్కరూ భగీరథుడి అడుగు జాడల్లో నడవాలని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర అన్నారు. మండలంలోని శ్రీరాముల పేట, కొత్తపల్లి, రెడ్డిపల్లి, వల్భాపూర్ గ్రామాల్లో సగరుల కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భగీరథ మహర్షి చిత్రపటం వేసి పూల మాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగరులు భగీరథ మహర్షి వలే కఠోర శ్రమ చేస్తున్నారని, ఇప్పుడిప్పుడే ప్రభుత్వం నుండి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సగర భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆత్మ గౌరవ ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి, మండల అధ్యక్షు డు గుంటి అశోక్, ఆయా గ్రామాల నాయకులు దేవునూరి రాజేందర్, కుర్మిండ్ల మల్లయ్య, దేవునూరి రఘు, గుంటి రాజయ్య, గుంటి తిరుపతి, బొడిపెల్లి శ్రీనివాస్, పొడపత్రపు సారయ్య, బొడిపెల్లి రవీందర్, గుంటి శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కట్ట మల్లేష్, కుర్మిండ్ల స్వామి, ఏరుకొండ సమ్మ య్య, నలుబాల కుమారస్వామి, నలుబాల మధు, కుర్మ పున్నం చందర్ తో పాటు ఆయా గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి ఆర్థిక చేయూత

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలంలోని పాపక్క పల్లి గ్రామానికి చెందిన బొరాల రాజేందర్ అనే కౌలు రైతు అప్పుల బాధతో 29.11.2024న పురు గుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మృతుని కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత అందించారు. మృతుడు భూమిని కౌలు తీసుకొని పత్తి సాగు చేయగా పంట దిగుబడి రాకపోవడం వలన 10 లక్షల వరకు అప్పులు కాగా, తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి కూతురు, కొడుకు ఉన్నారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక నాయకులు పరామర్శించి కుటుంబానికి రూరల్ డెవలప్ మెంట్ సర్వీసు సొసైటి వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ. 40,000 లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. రైతు స్వరా జ్య వేదిక రాష్ట్ర నాయకులు బి. కొండల్ రెడ్డి, ముక్కు ఐలయ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య, వెంకటేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి వేడుకలు

సూర్య, హుజురాబాద్



బౌద్ధ మత స్థాపకుడు గౌతమ బుద్ధుని 2569వ జయంతిని ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఛలో బుద్ధగయ వడకాపూర్ దూళికట్ట లో నిర్వహించు బుద్ధుని జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సందేల వెంకన్న ఆవిష్కరించారు. ఈనెల 20న జరిగే బుద్ధ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్దన్, కామెర లక్ష్మన్, నాగెల్లి చంద్రారెడ్డి, సొల్లు బాబు, ఇల్లందుల సమ్మయ్య, కట్కూరి రాజేందర్, రామ్ రాజేశ్వర్, రాజేష్, తునికి సమ్మయ్య, మల్లయ్య, మల్లికార్జున్, అచ్యుత్, సమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సూర్య, హుజురాబాద్



ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పిఆర్సీ తో పాటు పలు పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ముజాహిద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పిఆర్సీ ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 5 డిఏల పదివేల కోట్ల విలువైన బిల్లులు క్లియర్ చేయాలని ఆయన కోరారు. ఉద్యోగుల 57 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, గత 16 నెలల నుండి రాష్ట్రంలో ఏర్పడిన మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అన్ని సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయి, ఒక డిఏ తప్ప మిగతా ఎటువంటి వేరే సమస్యలు ఇప్పటి వరకు పరిష్కరించకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వ శాఖలలో సీనియార్టీ లిస్టుల ప్రకారం రోస్టర్ పాయింట్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు కూడా కల్పించాలని, మే నెలలోనే సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు కూడా చేపట్టాలని, ఖాళీలు ఏర్పడిన పదవులలో కిందిస్థాయి ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి ప్రమోషన్లు వచ్చినట్లు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## విలేకరి శ్రీనివాస్ మృతి పట్ల సంతాపం

సూర్య, మెట్‌పల్లి



అనారోగ్యంతో మృతి చెందిన విలేకరి దాసం శ్రీనివాస్ మృతిచెందడం పట్ల టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో యూని యన్ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహ మ్మద్ అజీమ్,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,కోశాధికారి ఎస్.కె మక్సూద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఎం.డి సమియోద్దీన్, కార్యవర్గ సభ్యులు,మహమ్మద్ అఫ్రోజ్, పోనుగాని మహేం దర్, ఆదిల్ పాషా, భూపెల్లి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరికొండ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడికి నివాళులు

సూర్య, వీణవంక



వీణవంక మండలం రెడ్డిపల్లి చెందిన బండి సమ్మయ్య ఇటీ వల అనారోగ్యంతో మరణిం చారు. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటా హుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతుడి కుమారుడు పవన్ కు రూ. 2000లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట సీనియర్ నాయకుడు పోతుల సురేష్, బండి శ్రీను, రాచర్ల శ్రీను, చింతల హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, పోతుల మాణిక్యం, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# దీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

## - సగరుల సమస్యల పరిష్కారానికి కృషి - కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి పెట్టింది పేరు అని దీక్షకు సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం ఆధ్వర్యంలో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతినీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని పేర్కొన్నారు. సగర కులస్తుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని తద్వారా అనుకున్న పనిని సాధించి నిరూపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, మౌనిక సగర మాట్లాడుతూ సగర భగీరథ మహర్షి చరిత్రను వివరించారు. మహనీయుని స్మరణలో అందరూ ఉండాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేయడంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి సంపూర్ణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్యాంసుందర్, సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కాని గంటి శ్రీనివాస్ సగర, నాయకులు కొల్లూరి బుచ్చయ్య, కుర్మిండ్ల మనుసుకేష్, మహిళా నాయకులు కట్ట విజయ, గుంటి భాగ్య, కట్ట రాజమ్మ, కట్ట వసంత, కట్ట సరమ్మ, కట్ట లత, కట్ట ఈశ్వరతో పాటు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

## - బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హోటల్లో ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం కరీంనగర్ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా చేయిర్మెన్ కనకం కుమారస్వామి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి వివిధ పార్టీలకు సంబంధించినటువంటి నాయకులు ఉద్యమకారులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు ఆహర్నిశలు కష్టపడి రాష్ట్రం సిద్ధించేంతవరకు కొట్లాడినటువంటి ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు ఇప్పటివరకు నెరవేరలేదు. జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు తప్పకుండా అమలుపరచాలి. ఉద్యమకారుల యొక్క ఆర్థిక స్థితిగతులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలి. ప్రతి నిజమైనటువంటి ఉద్యమకారునికి 250 చదర గజాల భూమితో పాటు 25 వేల పెన్షన్ వైద్య సదుపాయాలు వారి పిల్లలకు ఉచిత విద్య అవకాశాలు కల్పించి వారిని తెలంగాణ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించాలి. గత పది సంవత్సరాలుగా వందలాది మంది ఉద్యమకారులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబాటు గురై ఆత్మహత్యలకు గురైనటువంటి సందర్భాలు మనకు స్పష్టంగా కనబడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం అన్నటువంటి ప్రభుత్వాన్ని కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇచ్చినటువంటి హామీలు కూడా అతి తొందరగా అమలుపరచాలని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో వారికి భాగం కల్పించాలని వారికి ఆర్థిక మనోధైర్యం నింపాలని కోరుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో వివిధ జిల్లా లఅధ్యక్షులు మండలలా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి..

## - రాజుపేటలో యాదవ సంఘం భవనం ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులుకొక్కు దేవేందర్ యాదవ్..



**సూర్య గంభీరావుపేట**

యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో యాదవ సంఘం భవనం గృహ ప్రవేశ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొకు దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ యాదవులు సంఘటితంగా ఉండాలని రానున్న రోజుల్లో రాజకీయంగా ఆర్థికంగా ముందుకు సాగాలని ఐక్యమైత్యంలో ఉండాలన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కొక్కు దేవేందర్ యాదవ్ను కొత్తపల్లి యాదవ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కొత్తపల్లి గ్రామ యాదవ యాదవ్ అధ్యక్షుడు పెంబర్తి వెంకటయ్య,ఉపాధ్యక్షుడు: బండి సత్యం, సభ్యులు: మూడుకే సురేష్, మూడుకే కిషన్, మూడుకే శ్రీనివాస్, మూడుకే హన్మాండ్లు, బండి గోవర్ధన్, బండి రాజేష్, మూడుకే ప్రవీణ్, బండి సామి, మూడుకే రాజయ్య, ముడికే అఖిలేష్, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామంలో భక్త మార్కండేయ దేవాలయంలో ఆదివా రమ్ గజ స్థంభం నవ గ్రహాల విగ్రహ ప్రతి ష్టాపణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ సర్పంచ్ చంద రాధకిషన్, మాజీ సర్పంచ్ శేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

# జడ్జిగా ఎంపికైన మానసకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన బత్తుల మానసకు హుజురాబాద్ పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా మానస ఎదుగుదలను నేటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోపా సంఘ నాయకులు గంజి జయవర్ధన్, మండల వీరస్వామి, చందుపట్ల రామ్మూర్తి, బొప్ప రాజు రమేష్, కడవేరుగు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులను పరామర్శించిన విద్యార్థులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెలిచాల గ్రామంలో నిర్వహిస్తున్న స్పందన అనాథ ఆశ్రమ వృద్ధులను సిరిసిల్లప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల బాబు జగ్జీవన్ రామ్ అగ్రికల్చర్‌లో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో భాగంగా ఆదివారం సందర్శించారు. వృద్ధులతో సరదాగా వారితో సమయము కేటాయించి ముచ్చటించి ఆటపాటలతో కొద్దిసేపు వృద్ధులను సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ బాబు, డాక్టర్ ప్రియదర్శిని, విద్యార్థులు అలాగే ఆశ్రమ నిర్వాకులు మంచికట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

స్థానిక ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి మోడల్ స్కూల్లో ఈ విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు ఈనెల 5 నుండి 20 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ డి.అయిలయ్య కోరుచున్నారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఈసి గ్రూపులు కలవని, ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున ఖాళీలు ఉంటాయన్నారు. బాలికలకు హాస్టల్ వసతి కలదని, కళాశాలలో చేరిన విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు ఉచితంగా లభిస్తాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎలాంటి దరఖాస్తు ఫీజు లేదని ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితా ఈనెల 26న కళాశాలలో అందుబాటులో ఉంటుందన్నారు.

# గుడి నిర్మాణానికి విరాళాన్ని అందించిన బూస ఆదిలక్ష్మి

**సూర్య, ఇల్లందకుంట**

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణ దాతగా రాచపల్లి మాజీ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి, యువ నాయకులు బూస అశోక్ యాదవ్ రూ.50000 విరాళంగా అందించారు. అలాగే చుంచు రాజేశం రూ.35000 లను విరాళంగా అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ప్రతి ఆదివారం స్వామివారికి ప్రత్యేక పల్లకి సేవ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై సూర్య భగవానుని కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ & ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబరిచారు. 544 మార్కులు సాధించిన ఏముండ్ల శైలజ, 543 మార్కులు సాధించిన కండ్లపల్లి రక్షిత, 539 మార్కులు సాధించిన పెద్ది మహితలను ఎంఈఓ రాఘవులు అభినందించారు. 19 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు రావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వీరికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులకు అభినందించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రమేష్, మండలోజు రవీందర్,చిప్ప మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిబిరానికి మంచి స్పందన

## - పిల్లల్లో వెల్లి విరుస్తున్న క్రీడ స్ఫూర్తి

**సూర్య, హుజురాబాద్**

సెల్ స్కూల్ లతో, టీవీల ముందు కాలం వెళ్ల దీస్తే ఆ పిల్లలు క్రీడా శిబిరంలో తమకు నచ్చిన ఆటలో నిమగ్నం అవుతున్నారు. కొందరు క్యార మాడుతుంటే మరికొందరు చెస్ పై దృష్టి పెట్టారు. కబడ్డీ , వాలీబాల్, బాస్కెట్ బాల్, హాకీ ఆడేవారు కొందరైతే కరాటే నేర్చుకునే వారు మరి కొందరు.. ఇలా వివిధ ఆటలు ఆడుతూ పిల్లల కేరింతలతో హుజురాబాద్‌లో జరుగుతున్న వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరంలో వాతావరణం కనిపిస్తుంది. ఇటీవలహుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంప్రారంభమైంది. వేసవిలో పిల్లలు సెల్ ఫోన్లకు, టీవీలకు అతుక్కుపోకుండా





ఉండేందుకు వారిలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు ఏర్పాటుచేసిన క్రీడా శిక్షణ శిబిరంకు పిల్లల నుండి మంచి స్పందన లభిస్తుంది. ఉచిత క్రీడా శిక్షణా శిబిరం విజయవంతం చేయడానికి మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తీవ్రంగా కృషి చేశారు. ఈ శిబిరం కు మంచి స్పందన లభించడానికి ఎంఈఓ శ్రీనివాస్, కబడ్డీ అసోసియేషన్ హాకీ అసోసియేషన్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఫుట్బాల్ అసోసియేషన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం, ప్రైవేటు పాఠశాలల సంఘం, హుజురాబాద్ ప్రముఖులు , మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది శ్రమించారు. క్రీడా శిక్షణ శిబిరంలో సుమారు 200 మంది పిల్లలు తమ పేర్లను నమోదు చేసుకొని ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు చెస్ క్యారం వాలీబాల్ ఫుట్బాల్ బాస్కెట్బాల్ హాకీ కరాటే అథ్లెటిక్స్ లాంటి అంశాలలో కోచ్ ల సహాయంతో శిక్షణ పొందుతున్నారు. క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించే హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం వాకర్స్ తో పాటు పిల్లలతో కలకలలాడుతుంది. మొత్తానికి వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం వల్ల పిల్లలు తమకు నచ్చిన క్రీడలు నేర్చుకొని క్రీడ నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారని వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి క్రీడా శిక్షణా శిబిరాలు ప్రతి చోట ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తే భావి భారత పౌరులైన పిల్లలు ఉన్నత భావాలతో స్నేహం నాయకత్వ లక్షణాలు పెంచుకున్న వారు అవుతారని పలువురు అంటున్నారు.



# నీట్ పరీక్ష ప్రశాంతం.. పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం..

## - 2914 మంది విద్యార్థుల హాజరు. - 61 మంది విద్యార్థులు గైర్హాజర్..

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - నీట్ పరీక్ష కేంద్రాల సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదని పేర్కొన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. కలెక్టర్ వెంట నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలన**

అదేవిధంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ నీట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా వసతుల కల్పన.. విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అన్ని వివరాలను తెలుసుకున్నారు. పోలీసుల భద్రత..విద్యార్థుల బయోమెట్రిక్, తనిఖీలు.. వివిధ అంశాలను కనుక్కున్నారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా సాగిందని అడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## - ఇందిరమ్మ ఇళ్ల పేరిట డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కమిటి సభ్యులకు, నాయకులకు సూచించారు. ఆదివారము కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో ప్రజా ప్రతినిధులతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ,కాంగ్రెస్ నాయకులతో,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఎంపిక పై కమిటి సభ్యులతో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలన్నారు. నిరుపేదలైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా



చూడాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని ఎవరైన డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రెండు రోజుల్లో అర్హులను గుర్తించి, లబ్దిదారులను ఎంపిక చేసి నివేదిక తనకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, మాజీ ఎంపీపీ లు ఈద రాజమ్మ సత్యనారాయణరెడ్డి, బాలె మల్లేశ్వరి సమ్మయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఏం సి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు తులా మనోహర్ రావు, డొంకెన మొగిలి, మాదాసి సతీశ్, అరెల్లి సుజాత రమేశ్, నాయకులు చలిగంటి రామచంద్రం, బంగారు రమేష్,పోచాల సదానందం గౌడ్, మంద వెంకన్న, రావి సదానందం, పనస మల్లయ్య, ఎండి కలీం, మొగిలి సదానందం, అటికం శంకర్ గౌడ్,సొన్నాయి టెంకం శివరామకృష్ణ,ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



భగీరథ జయంతి వేడుకలను ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్దపెల్లి కలెక్టర్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పట్టుదలకు ప్రతిరూపమైన భగీరథుడు అన్ని తరాల వారికి ఆదర్శ ప్రాయుడని అన్నారు. గంగను బువి నుండి దీనికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి చరిత్ర ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు .భగీరథ సామాజిక వర్గానికి చెందిన ఉప్పరి సాగర కులస్తులు బీసీల ఐక్యతకు భగీరథ ప్రయత్నం జరపాలని పిలుపునిచ్చారు.కొంతమంది మహనీయుల ఉత్సవాలను కుల ఉత్సవాలుగా మార్చేశారని శ్రీమన్నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ అధికారి రంగారెడ్డి, పెద్దపల్లి సగర ఉప్పర సంఘం నాయకులు లక్ష్మణ్ లతో పాటు వెంకటేశం, శ్రీనివాస్, సాగర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు వాస్తవాలపై నేడు చర్చా కార్యక్రమం

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



తెలంగాణకు జలభాండాగారమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పన్నిన కుట్రలను పటాపంచలు చేసి ప్రజలకు అసలు వాస్తవాలను వివరించడానికి కాళేశ్వరం గోదావరినది ఒడ్డున సోమవారం 11 గంటలకు చర్చా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మధుసూధనాచారి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, దాసరి మనోహర్‌రెడ్డి, కోరుకంటి చందర్, గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్లు జక్కు శ్రీహర్షిణి, దావ వసంతలతో పాటు సాగనీటి నిపుణుడు వీరమల్ల ప్రకాష్ తదితరులు పాల్గొని కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న కుట్రల గురించి కూలంకషంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంథని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, మేధావులు, తెలంగాణ వాదులు హాజరై కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను పటాపంచలు చేసి ప్రజల్లోకి వాస్తవ విషయాలను తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# రాజన్న సేవలో హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ఆదివారం హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావు కుటుంబ సమేతంగా శ్రీ దర్శించుకున్నారు. వేములవాడకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ మధుసూదన్ రావుకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి లక్ష్మీ గణపతి దర్శనం, స్వామివారి దర్శనం, అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా, ఆలయ అర్చకులు, వేద పండితులు జస్టిస్ మధుసూదన్ కి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాస్ జస్టిస్ కి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి జి అశోక్, ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ, నునుగొండ రాజేందర్, పురాణం వంశి మోహన్, గొట్టం గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యావత్ దేశమంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ చర్యలుండబోతున్నాయ్

**- హిందువుల సత్తా చాటేలా ఈనెల 22న కరీంనగర్ 'హిందూ ఏక్తా యాత్ర**

**- లక్ష మందితో కరీంనగర్‌లో హిందు ఏక్తా యాత్ర నిర్వహిస్తాం**

**- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెహల్‌గాం" ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ దేశ ప్రజలంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఉన్న కమిట్‌మెంట్, తెగువ, ధైర్య సాహసాలు అతి త్వరలోనే యావత్ ప్రపంచం చూడబోతోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 22న కరీంనగర్ లో కనీవినీ ఎరగని రీతిలో 'హిందూ ఏక్తా యాత్ర'ను నిర్వహించబోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణవ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే హిందూ ఏక్తా యాత్రలకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలవబోతోందన్నారుఆదివారం కరీంనగర్ రేకుర్తిలోని మహాలక్ష్మీ గార్డెన్ లో హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నగర మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వందలాది మంది బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూప్రతి ఏటా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కోసం ప్రపంచంలోని హిందువులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విదేశాల్లో ఉండే హిందువులుసైతం ఆరోజు యాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెబుతారు. హిందూ ఏక్తా యాత్ర తరువాత కరీంనగర్ లో చాలా మేరకు బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాదీలు ఆగిపోయాయి. అయితే పెహల్ గాంలో ఉగ్రవాదుల జరిపిన ఉన్మాద చర్యలతో యావత్ ప్రజలు, హిందూ సమాజం ఆవేశంతో రగిలిపోతోంది. ఎప్పుడెప్పుడు పాకిస్తాన్ పైన ప్రతీకార చర్యలు తీసుకుంటారా? అని ఆలోచిస్తున్నారు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఒక దేశంతో యుద్ధం చేయాలంటే అనేక పర్యవసానాలు ఎదురవుతాయి. అన్నీ బేరీజు వేసుకున్న తరువాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ అదే పనిలో ఉన్నారు. కానీ ఒక్కటి మాత్రం నిజం. యావత్ దేశ ప్రజలంతా సగర్వంగా గల్లా ఎగిరేసు కునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోంది. అంతేకాదు, ఉగ్రవాద ంపై పోరు విషయంలో మోదీ తెగువ, పట్టుదల, పోరాట పటిమను కూడా యావత్ ప్రపంచానికి తెలిసిరాబోతోం ది అని అన్నారు. ఉగ్రవాదుల, దేశద్రో హుల వెన్నులో వణుకుపుట్టేలా కరీం నగర్ లో ఈనెల 22న కనీవినీ ఎరగని రీతిలో హిందూ ఏక్తా యాత్రను నిర్వహించబోతున్నాం. ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే లక్ష మందికి తక్కువ కాకుండా హిందువులంతా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. హిందువులంతా ఈ యాత్రకు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్ లవారీగా సమావేశాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ ఈ యాత్రకు తరలివచ్చేలా చూడాలని కోరుతున్నా. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లో హిందువులంతా ఏకమయ్యారని, దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లలో వణుకు మొదలైంది. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే ఏక్తా యాత్రతో తెలంగాణ వ్యాప్తంగా హిందువులంతా ఏకమైరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయం అని అన్నారు.

# రైతుసంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**- మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నుంచి నీటి విడుదల చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య కోనరావుపేట**

రైతన్నల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీటిని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా రైతన్న లు ఎదురుచూస్తున్న కుడి కాలువ కు ద్వారా నీటిని విడుదల చేయడం జరిగిందని వెల్లడించారు .మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందనుందని విప్ వెల్లడించారు. ప్యాకేజీ 9లో భాగంగా మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేశామని తెలిపారు. మల్కపేట కుడి కాలువకు 250 క్యూసెక్కులు విడుదల చేశామని, దాదాపు 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ధనిక పేద తేడా లేకుండా మేనిఫెస్టో లో చెప్పకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మల్కపేట రామాలయం వరకు 90 లక్షలతో సీసీ రోడు నిర్మాణం చేపట్టడం జరిగిందని, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసామని విప్ తెలిపారు.



**ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన చెందవద్దు**

ఇటీవల కొందరు వరి ధాన్యం కొనుగోలు పై ఆందోళనలు చేశారని, వారు ఒక విషయం తెలుసుకోవాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2021-22 లో 233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని,2022-23 లో 9 వేల 424 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 67 వేల 520 మెట్రిప్ టన్నులు, ఈ సీజన్లో ఈ ఏడాది నిన్నటి వరకు 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఒక రైతుతో మాట్లాడితే గతంలో ఏ విధంగా మోసం చేశారో చెప్పారని వివరించారు.తాలు తప్ప పేరుతో రైతులను మోసం చేసి సంచికి 44 కిలోలు జోకీ రైతులను నిలువునా ముంచారని విమర్శించారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వకున్నా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని ఇంటర్మీడియట్ గోదాములు పెట్టి వడ్లను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు .రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రంమహిళ తల్లులను కోటీశ్వరులు చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో 600 కొట్లు బ్యాంకు లింకేజి చేయడం జరిగిందన్నారు.కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో 4 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని వెల్లడిం చారు.ఇప్పటికే 30 లక్షలతో ఎలక్ట్రిక్ బస్సు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లును కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ధరణి చట్టంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని వాటిని పరిష్కరించేందుకే భూ భారతి చట్టం అమలు చేయనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి ఈఈ కిషోర్, డీఈలు సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శేషాద్రి,మార్కెట్ చైర్మన్ కచ్చాకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, భాశెట్టి నాగరాజు, నాగభూషణం, ప్రభాకర్, లింబయ్య, నాయకులు అబ్దుల్ రషీద్, గొట్టే రుక్మిణి, నాలుక సత్యం,పల్లె రవీందర్ రెడ్డి, నర్సింహా చారి, రాస రవీందర్ రెడ్డి, బొర్ర రవీందర్, కార్తీక్, అవధూత శ్రీధర్, బాపురెడ్డి, అతికం శ్రీనివాస్, కుంట శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, సోషల్ మీడియా ఇంచార్జి పాకాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పర్యవేక్షణ

**- పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగిన నీట్ పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన పటిష్టమైన బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఈ క్రింది 07 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్, పెట్రోలింగ్, ఎస్కార్ట్ టీములు, స్పెషల్ యాక్షన్ టీములు మరియు ఫుట్ పెట్రోలింగ్‌తో సహా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, సిబ్బంది పనితీరును కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడటానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# ధూప దీప నైవేద్య పథకంలో అవకాశం కల్పించండి

**- దశాబ్దాల కాలంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు..**

**- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి...**

**సూర్య -చిగురుమామిడి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దూపదీప నైవేద్య పథకానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను ఎంపిక చేయాలని ఆలయాల అర్చకులు ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి, గ్రామాల ప్రజలు,భక్తులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో దశాబ్దాల కాలంగా అర్చకత్వం చేస్తున్నామని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమను గుర్తించి ఓగులాపూర్, ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలను ధూప దీప నైవేద్య పథకంలో చేర్చి తమను ఆదుకోవాలని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వారు కోరారు.ధూప దీప నైవేద్య పథకంలో అర్హత కలిగిన ఆలయాలను గుర్తించి ఆలయాలకు నెలకు 4వేలు, అర్చకునికి నెలకు 6వేలు ఎండోమెంట్ తరఫున అందిస్తున్నట్లు వారు చెప్పారు. అన్ని అర్హతలు ఉన్న తమ ఆలయాలను గుర్తించి తమను ఎంపిక చేయాలని రాజయ్య,రవీంద్ర చారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల నిరసన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మామిడిపల్లి నుండి చందుర్తి మండలం ఎన్గల్ గ్రామాల మధ్య బీటి రోడ్డు నిర్మించాలని మామిడిపల్లి రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఈ రోడ్డును మాత్రం ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. రెండు మండలాలను కలిపే ఈ రోడ్డు గుండా నిత్యం ఎంతో మంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుచేసి పనులను చేపట్టాలని రైతులు,గ్రామస్తులు కోరారు.

## దీక్ష చేపట్టిన సందర్బంగా మొక్కలు నాటిన వంచ దినేష్ తడగొండ రాజేశ్ స్వాములు..

**సూర్య బోయినపల్లి..**



గ్రీన్ ఇండియా హరిత సేన లో భాగంగా దీక్ష చేపట్టిన సందర్బంగా వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ఆవరణలో మొక్కలు నాటిన ఆంజనేయ స్వామి , వెంకటేశ్వర స్వామి వారి దీక్షలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతుగా మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా

# ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారుతున్నాయి

## - మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, ఇల్లంతకుంట**

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపురేఖలు మారుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడంలో గ్రామస్థులు చొరవ చూపాలని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలో పిఎంశ్రీ ఫండ్స్ ద్వారా మంజూరైన రూ.32లక్షలతో సైన్స్ ల్యాబ్‌కు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలు వినడంతో పాటు పరిశోధనలు సైతం చేయడానికి సైన్స్ ల్యాబ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వెల్లడించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు కావలసిన నిధులు మంజూరుకి కృషిలో ముందుంటానని తెలిపారు.

**- పెండింగ్ కెనాల్ పనుల పూర్తికి రూ.3.19 కోట్లు మంజూరు**

పెండింగ్ లో ఎల్ఎం 11/6 కాల్వ పనుల పూర్తిచేయడానికి ప్రభుత్వం రూ.3.19 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



సత్యనారాయణ తెలిపారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో ఫోన్‌లో మాట్లాడి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని కోరారు.

**- 'గాలిపల్లి'లో సిసి రోడ్డు నిర్మాణానికి 'ఎమ్మెల్యే'భూమిపూజ**

గాలిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సి సి రోడ్డు నిర్మాణపనులకు భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. గ్రామీణ రహదారులకు మహర్దశ కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమ



లో ఎం ఇ ఓ శ్రీనివాస్, హెచ్ ఎం రమణారెడ్డి, మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి, కరుణాకర్ రెడ్డి, నవీన్ రెడ్డి,రజినీకాంత్, నర్సింగం, కడగండ్ల తిరుపతి, బద్దం ఎల్లారెడ్డి, సుధగోని వెంకటేశం గౌడ్, సంపత్ రెడ్డి, కొట్టపల్లి బాబు, రమణారెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి,నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాజేందర్ నగర్ కు చెందిన గజ్జెల కనకయ్య మరియు జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లోని పేద కుటుంబానికి చెందిన తుంగపిండి విష్ణులు ఇటీవల పలు అనారోగ్య కారణాలతో మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున అందజేసి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, కుక్క ప్రసాద్,గుంజపడుగు నవీన్, దండె తిరుపతి, రెడ్డి చైతన్యలతో పాటు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జోగాపూర్‌లో ఘనంగా బీరప్ప ఉత్సవాలు


**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవ సుంకి బియ్యం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కళాకారులు డోలు వాయిద్యాల మధ్య నృత్యాలతో పాటలు పాడగా రోలు రోకళ్లతో స్వామివారికి సుంకి బియ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, సంఘ నాయకులు సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**సూర్య, బోయినపల్లి**

వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమం వెలిచాల గ్రామం, రామడుగు మండల, కరీంనగర్ జిల్లా ను సందర్శించారు .వృద్ధులపై ప్రేమ, సేవా భావం పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వృద్ధులతో ముచ్చటించి, పాటలు పాడి,అల్పాహారాన్ని వడ్డించారు వారికి పండ్లు, బియ్యం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకుడు ఏమ్. శ్రీనివాస్ మాట్లాడుతూ, " మ వృద్ధాశ్రమం లో 30 మంది వృదులు ఉన్నారు వారికి రోజు పోషక ఆహారం,సమయంకి మందులు వారి మంచి చెడుల చూస్కోడం జరుగుతుంది.ఇలా



అపుడు అపుడు వారిని చూడానికి రావడం వల్ల వృద్ధులకు మానసిక ఆనందం మరియు ఉల్లాసం కలుగుతుంది," అని చెప్పుకొచ్చారు.ఈ సందర్భన ద్వారా విద్యార్థులు వృదులతో మాట్లాడి వారి భాదలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మానవతా విలువల పట్ల మరింత చైతన్యం కలిగింది.సాయింత్రం బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో "స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వాలంటీర్లు పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని పోచమ్మ గుడి దగ్గర గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు "సమీకృత వ్యవసాయం (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్) యొక్క ప్రాధాన్యత మరియు లాభాలను తెలియజేసే "నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ ఇన్చార్జిలు డా.మాధవి, డా.అరుణ్ బాబు, సహాయక అధ్యాపకులు డా.ప్రియదర్శిని, డా. వెంకట్రాం, విద్యార్థి వాలంటీర్లు, స్థానిక ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ బెల్టు షాపులో తనఖీ

**- 82 లీటర్లు మద్యం స్వాధీనం**

**- కేసులు నమోదు చేసిన శిక్షణ ఎస్సై స్వాతి**

**సూర్య, గంగాధర**




గంగాధర పోలీస్ స్టేషన్‌లో శిక్షణ ఈ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి ఎస్ ఐ స్వాతి, పోలీస్ సిబ్బంది కలిసి అక్రమంగా బెల్ట్ షాపులు నడుపుతున్న షాపులపై ఆదివారం సాయంత్రం తనిఖీ చేసి మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో దార్ల రాజేశం షాపు లో అందదా 24 లీటర్లు, అఖిల చికెన్ సెంటర్ అందదా 18లీటర్లు, కిషన్ షాపు అందదా 7 లీటర్లు, అనుపమ చికెన్ సెంటర్ 23లీటర్లు, హిమ్మత్ నగర్‌లోని నారాయణ షాపు లో అందదా 12లీటర్లు మొత్తం 82 లీటర్లు మొత్తం అందదా విలువ 30,000/- పట్టుకోవడం జరిగింది. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఆ "పూర్వ" విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ లో 2009-10 సంవత్సరంలో 10వతరగతి చదివిన ఆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని కేజీ అండ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ పాఠశాల కరస్పాండెంట్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తో పాటు పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా ఉపాధ్యాయులకు విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఒకే వేదిక వద్దకు చేరుకొని తమ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆటాపాటలతో పిల్లా పాపలతో సంతోషంగా గడిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో క్లాస్ రూమ్ లో చేసిన ముచ్చట్లు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, గూట్ల రాజు, ముస్కు తిరుపతి, ముస్కు శ్రీనివాస్, ఒడ్నాల జగన్, కోట సదయ్య, కోట రాజ కొమురయ్య, సముద్రాల శ్రీరాములు, ఒడ్నాల ప్రదీప్, వద్దూరి రాజేశ్వరరావు, మెట్టు శ్రీకాంత్, కొనుకటి శ్రీకాంత్, ధనంజయ్, ముఖషీర్ పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## ఆయన చదివింది పదే.. పొందింది డాక్టరేట్

**- వినూత్న ఆవిష్కరణలతో ఉన్నత స్థాయికి**

**సూర్య, మెట్‌పల్లి**



ఆయన చదివింది పదో తరగతే..కానీ ఆయన డాక్టరేట్ పట్టా పొందాడు. ఆయన చేస్తున్నా నూతన ఆవిష్కరణలు డాక్టరేట్ పట్టా సంపాదించిపెట్టాయి. వివరాల్లోకి వెళితే పట్టణంలోని బీడీ కాలనీకి చెందిన అల్లాడి ప్రభాకర్ గత 35 సంవత్సరాల క్రితం పట్టణంలో ఇండస్ట్రీ ప్రారంభించి అప్పటి నుంచి ప్రతి ఏటా రైతులకు, వ్యాపారులకు, రోగులకు, ఫ్రంట్ లైన్ వారియర్స్ కు, నూతనంగా సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేస్తూ వస్తున్నాడు. ఆయన చేస్తున్న నూతన ఆవిష్కరణలను గుర్తించిన మలేషియాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ వారు ప్రభాకర్ కు డాక్టరేట్ ప్రకటించారు. హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం డాక్టరేట్ పట్టాను ప్రభాకర్ కు మలేషియా ప్రతినిధులు ప్రదానం చేశారు.

## ముసిరాబాద్ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండలంలోని న్యూకొత్తపల్లి గ్రామానికి వచ్చిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ను మర్యాదపూర్వకంగా మేదారం గంగపుత్ర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యూ కొత్తపల్లి గంగాదేవి ఆలయానికి మరియు నంది మేదారం గంగా దేవాలయ నిర్మాణానికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర



సంఘం మండల అధ్యక్షుడు గుమ్మల నర్సయ్య, బల్లారపు రమేష్, ఏంపల్లి శ్రీప్రవీణ్, కునారపు రామయ్య, సూర్ల రాజయ్య, పల్లికొండ తిరుపతి, కునారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యుజే ను విమర్శిస్తే ఖబర్దార్

## - అధ్యక్ష, కార్యదర్శులు భూరం సంజీవ్, మమ్మద్ అజీమ్

**సూర్య మెట్‌పల్లి**

నిరంతరం జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టీయూడబ్ల్యూజే ను విమర్శిస్తే సహించేది లేదని మెట్ పల్లి టీయూడ బ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మొహమ్మద్ అజీమ్ అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్ మాట్లాడుతూ తమపై నమ్మకం తో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏకగ్రీవ ంగా ఎన్నుకొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 70 సంవత్సరాలుగా అనేక



విజయాలు సాధించిన ఘనత టీయూడబ్ల్యూజే ది అని అన్నారు. యూనియన్ యొక్క గౌరవాన్ని కాపాడుతూ విలేకరుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తామని అన్నారు. యూనియన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. అనేక అసంఘటిత శక్తులు యూనియన్ విచిన్నానికి కుట్ర చేసిన, టీయూడ బ్ల్యూజేని విమర్శించిన ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడ బ్ల్యూజే (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, కోశాధికారి ఎస్.కె మక్సుద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి సమియోద్దీన్, కార్యవర్గ సభ్యులు, మహమ్మద్ అఫ్రోజ్ , పోనుగాని మహేందర్, ఆదిల్ పాషా, భాషెట్టి హరీష్, ఎండి సోహెల్, ఎండి హైమద్, ముత్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరికొండ విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**సూర్య, సెంటినరీ కాలనీ**

యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆర్గనైజర్ మల్లెపల్లి రాజ్ కుమార్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట క్రాస్ రోడ్డు వద్ద విశ్వ విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ కంట్రీ ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమం ప్రోగ్రాం ఆర్గనైజర్ మల్లెపల్లి రాజ్ కుమార్ నిర్వహించడం జరిగింది. అవగాహన తో ఏర్పాటు చేసిన కరపత్రాలను దుకాణ సముదాయాల్లో పంచిపెట్టారు. నేటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే, చిన్న పిల్లలు కూడా మత్తు పదార్థాలకు బానిస అవుతూ భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని, సిగరెట్ తాగడం వలన పిల్లల్లో కలిగే మార్పులు పట్ల వారిని గుర్తించి వారిని చిన్న పిల్లలుగా




ఉన్నపుడే కౌన్సిలింగ్ ద్వారా మాన్పించే ప్రయత్నం చేయవచ్చన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి తాగే వారి సంఖ్య పెరుగుతుందని, దాని వలన పిల్లల్లో, పెద్దవాళ్లలో చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చిన్న విషయాలకి ఇతరుల మీద ఆధారపడటం, ప్రతి దానికీ డల్ గా అవడం, నిద్రలేమి, ఆందోళన, నిలకడగా, ఒక్క దగ్గర సరిగా ఉండకపోవడం, వీటిని భరించలేక మత్తుకు బానిస అవడం లాంటివి జరుగుతుంటాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే మత్తు పదార్థాల వంటి వాటికి అలవాటు కాకుండా చూడవచ్చు అంటూ సొసైటీ వ్యవస్థాపకులు మల్లారపు అరుణ్ కుమార్ పేర్కొన్నారు. అలాగే మత్తు పదార్థాలకు బానిస అవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో యువత ఉపాధి అవకాశాలు కోల్పోతు, జీవితాన్ని దుర్భరంగా గడుపుతున్న వారిని గుర్తించి వారికి మాన్పించే ప్రయత్నాలు చేయాలని గాండ్ల మోహన్ కోరారు. ఈ కార్యక్రమములో తీగల శ్రీనివాస్, ఎరుకల రాజశేఖర్, శనిగరపు హర్షవర్ధన్, సానమల్ల వినయ్, సాయిరాం గౌడ్, కొవ్వూరి శ్రీనివాస్, గద్దల లక్ష్మీనారాయణ, కొవ్వూరి దుర్గాప్రసాద్, గుర్రం ఫ్రాన్సిస్, మేడ వినయ్, ఎం.డి.సైఫ్, కొవ్వూరి అశ్విత్, సంకే రిషి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు నివాళులర్పించే అవకాశం ఇవ్వడం గొప్ప వరం

## - ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణంలో బిసి సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు,డిక్కీ కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ నిర్వహణలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం అనే కార్యక్రమాన్ని చేపట్టి ఆ మహానీయుడు అంబేద్కర్ కు నివాళులర్పించే అవకాశం తనకు ఇవ్వడం గొప్ప వరం లాంటిదని బిసి సంఘం జాతీయ ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రాం అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం అభినందనీయం అన్నారు. వారు జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ఈ కార్యక్రమాన్ని రూపొందించి ప్రతి వారం ఒకరికి అంబేద్కర్ ను స్మరించుకునే అవకాశం కల్పించిన డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏంఈవో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరి శ్రీహరి, మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, పొనగంటి రాజయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నర్ర రాజేందర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు గజ్జెల రాజు, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కాయితీ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దాసరి లక్ష్మణ్, కడమండ వెంకటి, బొల్లం రమేష్ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు, జవ్వాజి శంకర్ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు, తక్కల్ల దేవయ్య, కాళ్ళ రాజయ్య, బిసి సంఘం నాయకులు అక్కెనపెల్లి కాశినాథం,దాసరి ప్రవీణ్, పల్లె రవి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 20 సంవత్సరాల తర్వాత కలిశారు... సంతోషంగా మాట్లాడుకున్నారు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలలోని చందనాపూర్ జడ్పీ హైస్కూల్‌లో ( 2000-2004 ) ఆరో తరగతి నుండి పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకున్న స్కూల్‌లో 20 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. సుఖ సంతోషాలను వ్యక్తం చేశారు. ఆ పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలిసి ఆనందానికి అవధులు లేవు. అదే విధంగా ప్రస్తుతం చేస్తున్న వ్యాపార, ఉద్యోగ తదితర వివరాలతో పాటు కుటుంబ వివరాలను సైతం ఒకరినొకరు పంచుకున్నారు. చదువు చెప్పిన గురువులను సన్మానించుకున్నారు. ఉపాధ్యాయుల కృషి వల్ల ఉద్యోగం చేస్తున్నామని పలువురు కొనియాడారు. మీరు చూపించిన క్రమశిక్షణ వల్లనే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని కొనియాడారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు దామోదర్, రాజమల్లు, విజయ్ కుమార్, కనకయ్య, తెలుగు రమేష్ , తదితరులు పాల్గొన్నారు

# భగీరథ మహర్షికి ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భగీరథ మహర్షికి జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని భగీరథ మహర్షికి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు,లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు,కుల సంఘం ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని సన్మానించిన మార్కెట్ చైర్మన్

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబారిపేట కు చెందిన దూట శ్రీనివాస్,లావణ్య దంపతుల కూతురు దూట అక్షయ ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించింది. అలాగే గోళ్ళే శంకరయ్య , లక్ష్మీ దంపతుల కుమారుడు గోళ్ళే విక్రమ్ సింగరేణి మైనింగ్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాడు. నేతకాని సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి దూట అక్షయ,అలాగే గోళ్ళే విక్రమ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం అధ్యక్షులు మోతె సత్యం,ఉపాధ్యక్షులు దర్శనాల నరేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు జాడి సుజాత రాజేశం,బోరకుంట రాజయ్య,సునారికారి కిరణ్, చెరుక కేశవ్, జాడి రాజేశం, దూట సత్యం,మోతే సురేందర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్,కవిత నేతకాని సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7వ తేదీ నుంచి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉచిత శిక్షణ శిబిరం


**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఎ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలు ఈనెల 7 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అధ్యక్ష, కార్యదర్శులు వి.ఆగం రావు, ఎన్. మురళీధర్ రావు తెలిపారు. అందులో భాగంగా గోదావరి ఖనిలో నిర్వహించనున్న శిక్షణ శిబిరాలలో పాల్గొన్న బాల బాలికలు 13 సంవత్సరాల నుండి 23 సంవత్సరాల వయసు గల క్రీడాకారులు ఇందులో పాల్గొనవచ్చు అని తెలిపారు. ఇందులో పాల్గొననున్న క్రీడాకారులు ఆధార్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, ఫోటోలతో ఎంట్రీ ఫామ్ ను స్థానిక జిఎం కాలనీ పార్క్ వద్ద గల కంప్యూటర్ ఆఫీస్ లో ఫామ్ లు పొందగలరని తెలిపారు. ఈనెల 6 ఆఖరి తేదీ అని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 01.00 గంట వరకు మరియు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ఎంట్రీ ఫామ్ లు పొందగలరని గోదావరిఖని క్యాంప్ ఇంచార్జ్ డి. కిరణ్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాల కొరకు 9866351620 నందు సంప్రదించగలరని తెలిపారు.

# గౌడ సంఘ నాయకుని జన్మదినం సందర్భంగా

## - యువకుల రక్తదానం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లి గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సతీష్ గౌడ్ తో పాటు 20 మంది యువకులు,కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేయడం జరిగింది. కాగా జన్మదినం సందర్భంగా తనతో పాటు పలువురు యువకులు రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలుగా నిలుస్తున్నారు,తన జన్మదినం సందర్భంగా రక్త దానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు,ఈ కార్యక్రమంలో సంగ రమేష్,మంతెన సంజీవ్ భోగ అనిల్, విఘ్నేష్, నవీన్, విజయ్, మనోజ్, పవన్, సాయి కుమార్, అంజి, ఎట్కు కే ఫౌండేషన్ ఆర్గనైజర్ బుర్ర బాబు గౌడ్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి అత్యధిక మార్కులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న, రత్నాపూర్ గ్రామానికి చెందిన భీముని సంజన 10వ తరగతిలో అత్యధికంగా 538 మార్కులు సాధించింది. ఎండి.సాజిదా 527, జి.సంవర్ధిని 526, బి.అభినయ శ్రీ 525, యూ.సాయి తేజ 513 మార్కులు సాధించారు. వారిని పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

## - ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాథ్ని శంకర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ్ సంఘ చాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో గత పది రోజులుగా నిర్వహిస్తున్న సంస్కార సాధన శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం జగిత్యాల వాల్మీకి ఆవాసం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సేవా సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవా విభాగం.. సేవా భారతి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సుమారు లక్ష 50 వేల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జగిత్యాలలో ఏర్పాటుచేసిన వాల్మీకి ఆవాసం ద్వారా ఎంతోమంది గ్రామీణ, నిరుపేద విద్యార్థులను విద్యావంతులుగా, ఉత్తమ దేశభక్తి పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. వాల్మీకి ఆవాసం ద్వారా సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించాలనే ఉద్దేశంతో




గత సంవత్సరం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు 160 మంది నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ అందించగా వారు స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వెనుకబడిన బస్తీల్లోని పిల్లలకు చదువుతోపాటు సంస్కారం అందించాలనే ఉద్దేశంతో "అభ్యాసిక" పేరుతో ఫ్రీ ట్యూషన్ సెంటర్ల ను గత ఐదు నెలల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ట్యూషన్ సెంటర్లో చదువుతున్న పిల్లల కోసం వేసవి సెలవుల్లో పది రోజులపాటు ప్రత్యేక శిక్షణ ను అందించేందుకు ఉచితంగా సంస్కార సాధన శిబిరాన్ని వాల్మీకి ఆవాసంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిబిరంలో ఆరు కేంద్రాల నుండి 80 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని, వీరికి యోగ, కరాటే, ఆటలు, దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యం, కోలాటం తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సమాజంలో ఎంతోమంది సామాజికంగా, ఆర్థికంగా విద్యాప రంగా వెనుకబడిన వారు ఉన్నారని, వాటిని ఆదుకోవాల్సిన బాధ్యత తోటి సమాజంపై ఉంద న్నారు. సమాజంలో అసమానతలను తొలగించి తోటి బంధువులను ఆదుకునేందుకు సేవా భారతి చేపట్టే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్తినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, శారీరక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, ఉత్తూరి గంగాధర్, కంకనాల నీరజ, మదన్ మోహన్ రావు,తుంగూరి సురేష్, సంపూర్ణ చారి, సత్యం,గుండ సురేష్,బెత్తేపు లక్ష్మణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పడగగా శివలయ ప్రతిష్ట

**-విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ,ధ్వజస్తపాన -యజ్ఞ పుర్ణహూతి ,భక్తులకు అన్నప్రసాధ వితరణ**

**- ప్రత్యేక పుజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు,భక్తులు**

**సూర్య ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గోదవరి నది తిరం లోని రత్నాలమడుగు పుష్కర ఘాట్ లో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారం తో ఎర్పాటు చేసిన శివలయం లో అదివారం అలయం లో గణపతి, అన్నపూర్ణ దేవి,నాంగేంద్రుడు, సుర్యభగవనుడు,నంది, శివలింగం తో పాటు గరుడప్రతిష్ఠపన లు విగ్రహాలకు ఖానాపూర్ యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సంహ ముర్తి చార్యులు, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు ల అధ్వర్యంలో యజ్ఞం జరిగింది. అనతరం దేవలయ ప్రాంగణంలో



బలిహరణం. నిర్వహించారు. దేవతలకు ప్రాణప్రతిష్ఠ,అలయం ముందు భాగంలో ధ్వజస్తంభ ఎర్పాటు చేశారు. అనతరం అలయ ప్రాంగణంలో లోకకల్యాణం కోసం శాంతి యజ్ఞం పుర్ణహూతి చేసి. తదితర కార్యక్రమలు నిర్వహించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాధ వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి, ఉపధ్యక్షుడు గోడిసెల భుమేష్,కోశాధికారి పుప్పాల నరేంధర్,రాపర్తి దేవేంధర్, అంకతి రాజన్న, గాందరి శ్రీకాంత్, నునే సంతోష్,సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,నాయకులు దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, ఇబ్రహింపట్నం ఎఓ అకు రాజ్ కుమార్,మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, గుమ్మల రమేష్, గడ్డం శంకర్, క్యాతం తిరుపతి,తరి రామనుజం, బర్మ మల్లయ్య, రాధరపు దేవదాస్,మారుతి మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా జోనల్ అవార్డు విజేత గా "కృష్ణవేణి"

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాద్ గచ్చిబౌలి లో గల లీ-మెరిడియన్ 5 స్టార్ హొటల్ లో లీడ్ సంస్థ వారు నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోనల్ శిక్ష అవార్డ్స్ కార్యక్రమంలో దాదాపుగా 3000 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో




రామగిరి మండలం, కలవచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత నిలవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో లీడ్ సిఈఓ సుమిత్ మెహతా, అకడమిక్ హెడ్ దీపక్ హరిహరన్ వారి చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ అవార్డులు అందుకున్నారు. ఆల్ ఇండియా సౌత్ జోనల్ విజేత గా నిలిచిన కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ని , ఇందుకు కృషి చేసిన కో-ఆర్డినేటర్స్ మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులను ట్రస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కంది రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు అంజిరెడ్డి, సమ్మారావు ట్రస్మా రామగుండం సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు.

## ముగిసిన చిరుతల రామాయణం

**- ప్రత్యేక ఆకర్షణతొ అలరించిన పాత్రలవేషాధారాణాలు**

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండలం లినర్సింగాపూర్ గ్రామంలో ఈ నెల 1నుండి3వరకు మూడు రోజులుగా ఆడిన చిరుతల రామాయణం నాటకం అంగరంగ వైభోగంగా ముగిసింది. అంతరించిపోతున్న కళలను జీవం పోస్తూ ముందుకు తీసుకొస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారులచె నాటకం వేయడం జరిగిందిఅని కళాకారులు అన్నారు. బొడ్డు రాములు శ్రీరాములుగా సీతగా శ్రీనివాస్ ఆంజనేయుడిగా ఎర్ర దేవరాజు లక్ష్మణుడుగా అనంతరెడ్డి వాలి సూర్పన శంకర్ తదితరులు పాత్రలు వేయగా రావణబ్రహ్మగా ఆర్టీసీ ఉద్యోగి సావనపల్లి శ్రీనివాస్లి ముఖ్యంగా రావణాసురుని పాత్రలో లీనమై మూడు రోజులుగ తన నటనతోఎంతగానో ఆకట్టుకొన్నాడని పాత్రకు జీవం పోసాడని కొనియాడారు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వచ్చి తిలకించారు

## విద్యుత్ షాక్ తో రెండు బర్రెలు మృతి

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన లెంకల చెంద్రయ్య, సుంకరి రమేష్ లకు చెందిన రెండు బర్రెలు విద్యుత్ షాక్ తొ మృతి చెందాయి. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన బర్రెలు విద్యుత్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందా యి. విద్యుత్ వైర్లు తెగిపోయాయని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని రైతులు వాపోయారు. పాడి గేదెలు మృతి చెందడంతో ఒక్కో రైతు సుమారు రూ. 50 వేల వరకు నష్టపోయారని, బాదితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోతుకు రాజబాబుతో పాటు గ్రామస్తులు కోరారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి.**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కట్టా లింగంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లివిగ్రహ ప్రతిష్టాపన మహొత్స వంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..విప్ కుముదిరాజ్ సంఘా సభ్యులు ఘన స్వాగతం పలికారు.. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు ముదిరాజ్ సంఘ నాయకులు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా బస్ స్టాండ్ వద్ద రెండు నెంబర్లు లేని ట్రాక్టర్లు ఇసుక లోడుతో ఇసుక రవాణా చేస్తుండగా ఆదివారం పోలీసులకు ఎదురైంది. అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా పోతిరెడ్డిపల్లి వాగు లో నుండి ఇసుకను తీసుకొని వెళ్లి అమ్ముతుండటంతో ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ రాపర్తి సతీష్, రాపర్తి శ్రీనివాస్ లను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## ప్రమాదవశాస్తూ చింత చెట్టు పై నుండి పడి యువకుడు మృతి

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన పెద్ది ఆదిరెడ్డి చింత చెట్టు ఎక్కి చింత కాయలు తెంపుతుండగా శనివారం ప్రమాదవశాత్తు కాలు జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కరీంనగర్ లోని ఓ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మృతుని మేనల్లుడు బండ భూపతి రెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## కమాన్పూర్ లో అంబలి పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల పిరమిడ్ సొసైటీ మూమెంట్ సభ్యుల ఆధ్వ ర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత కొలేటి సుజార్య సతిష్, మూమె ంట్ సభ్యులు సత్యం రాజేశం, వెంకటేష్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గుర్రై వ్యక్తి మృతి

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ శివార్లలోని రోళ్ళవాగులో శనివారం రాత్రి ఎండ్రికాయలు పట్టడానికి వెళ్లిన మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నందగావ్ గ్రామానికి చెందిన గణపతి దేవ్ రావు టార్వే (34) పాము కాటుకు గురై చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడు తన స్నేహితుడైన సూర్య భాను మారుతి తో కలిసి ఎండ్రి కాయలు పట్టడానికై వెళ్ళగా వెంటనే పోలీసు వారు, 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి అట్టి వ్యక్తిని జగిత్యాల లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించినారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు మృతుని భార్య పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఎస్సై రాజు తెలియజేసినారు.

# గ్రామాలభివృద్ధికి భారీగా సూచనలు జారీ చేసిన డీపీఓ

## -పంచాయతీ కార్యదర్శులు పాటించకపోతే కఠిన చర్యలు...

## -పెద్దపల్లి డీపీఓ వీర బుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**




గ్రామాలభివృద్ధికి భారీగా సూచనలు పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) వీర బుచ్చయ్య జారీ చేశారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లాలోని సమస్త పంచాయతీ కార్యదర్శి లకు, మండల పంచాయతీ అధికారులకు, డివిజనల్ పంచాయతీ అధికారులకు ఈ క్రింది సూచనలు జారీ చేయనైనది. జిల్లా కలెక్టర్ కార్యాలయం, కమిషనర్ కార్యాలయం, ప్రిన్సిపల్ సెక్రటరీ కార్యాలయం, మంత్రి పేసీలను ఎవరూ కూడా ముందస్తు అనుమతి లేకుండా సందర్శించ కూడదు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనచో జిల్లా పంచాయతీ అధికారి నుండి అనుమతిని తీసుకొనవలెను. జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులు పీఎస్ డీఎస్ఆర్ యాప్ లో ఉదయం 8:59 గంటల లోపు బయోమెట్రిక్ ద్వారా హాజరు ఇవ్వవలెను. మండల పంచాయతీ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు తమ నెలవారీ మొబైల్ యాప్ తనిఖీలను తప్పనిసరిగా టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలి. ప్రతి బుధవారం పీఆర్ ఆర్ డీ డైరెక్టర్ గ్రామ పంచాయతీ లో నిర్వహించే రోజు వారి కార్యక్రమాలకు సంబంధించిన విసి ని తీసుకుంటారు. కాబట్టి అన్ని మండల పంచాయతీ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు ఈ విసికి హాజరు కావాలి. ఈ రోజున ఎంపీఓలు ,డివిజనల్ పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ లేదా మండల స్థాయిలో ఎటువంటి సమావేశాలు ,పర్యటనలతో పాల్గొనకూడదు. ఈ రోజు ఎవరికి కూడా సెలవులను మంజూరు చేయబడదు.గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి, దీని కోసం యాప్ లో కొన్ని మార్పులు ఉంటాయి. గ్రామంలోని గృహాల సంఖ్య, ప్రభుత్వ సంస్థలు, దుకాణాలు, మార్కెట్లు, జోన్ల సంఖ్య వంటి సమాచారాలకు సంబంధించి వన్ టైమ్ ఎంట్రీ చేయవలసి ఉంటుంది. గ్రామ విస్తీర్ణం, మల్లి పర్పస్ సిబ్బంది సంఖ్య ఆధారంగా గ్రామాన్ని శానిటేషన్ జోన్లుగా విభజించవలెను. ప్రతి శానిటేషన్ జోన్ లలో గృహాల వివరాలు ఉంటాయి, ఎన్ని గృహములు తడి,పొడి చెత్తను వేరు చేసి వారి వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకుంటున్నాయి. ప్రభుత్వ సంస్థలు, దుకాణాలు, మార్కెట్లు, సాధారణ స్థలాలు మరియు ఖాళీ స్థలాలు యొక్క వివరాలు ఉంటాయి. అన్ని జోన్లు చక్రీయ ప్రక్రియలో కవర్ చేయబడతాయి. ఒక గ్రామంలో జోన్ ల సంఖ్య 4 కంటే ఎక్కువ ఉండకూడదు.ఈ ప్రణాళిక ఆధారంగా విలేజ్ శానిటేషన్ మ్యాప్ తయారు చేయబడుతుంది. ఇది జీపీ కార్యాలయాలు, అన్ని శానిటేషన్ జోన్లలో ప్రదర్శించబడుతుంది. వ్యర్థాలను తడి, పొడి చెత్త గా విడివిడిగా సేకరించాలి. వాటిని కిలోల పద్ధతిగా విడి విడిగా తూకం వేయాలి.ప్రతి గ్రామ పంచాయతీ బరువు కొలిచే యంత్రాన్ని అందుబాటులో ఉంచుకొనవలెను. సేకరించిన వ్యర్థాల వివరాలను రిజిస్టర్ లో, మొబైల్ యాప్ లో నమోదు చేయాలి. స్వీకరించిన వ్యర్థాల వివరాలను డబ్ల్యూ సీఆర్ రిజిస్టర్ లో,పీఎస్ డీఎస్ ఆర్ మొబైల్ యాప్ లో నమోదు చేయవలెను. ప్రతిరోజు మండల పంచాయతీ అధికారులు వ్యర్థాల సేకరణకు సంబంధించిన అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శుల నుంచి నివేదిక తీసుకుని పరిశీలించవలెను. మండల, జిల్లా స్థాయి అధికారులు తమ యొక్క తనిఖీలు, సందర్శనల సమయంలో చెత్త సేకరణ యొక్క స్థితి, నాణ్యత వివరాలను రిజిస్టర్ నందు నమోదు చేయవలసి ఉంటుంది. కావున పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజూ రిజిస్టర్ నందు నమోదు చేయవలెను. ప్రతి రోజు ఒక ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలు దాదాపు 300 గ్రా. అనుకుంటే అందులో తడి మరియు పొడి వ్యర్థాల నిష్పత్తి 70:30. గా ఉంటుంది. ఉదాహరణకు 100 ఇంట్లో నుంచి సగటున 30 కిలోల చెత్త సేకరించి నట్లయితే, అందులో 21 కిలోల తడి చెత్త, 9 కిలోల పొడి చెత్త ఉంటుంది. ప్రతి గ్రామ పంచాయతీ సెగ్రిగేషన్ షెడ్ లను తప్పకుండా వాడుకలోనికి తీసువస్తు వర్మి కంపోస్ట్ తయారు చేయవలెను. ఒక సారి ఎరువును తయారు చేయుటకు 40 లేదా 45 రోజులు మాత్రమేపడుతుంది.తయారుచేయబడిన ఎరువును గ్రామ పంచాయతీ నర్సరికి మరియు మొక్కలకు ఉపయోగించవలెను. మిగిలిన ఎరువును అమ్మవలెను. తడి మరియు పొడి చెత్త అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని చలానా ద్వారా గ్రామ పంచాయతీ యొక్క సాధారణ నిదికి జమ చేయవలెను. ఇట్టి దానిని ఎరువు వినియోగానికి సంబందిచిన సీసీఆర్ రిజిస్టర్ నందు నమోదు చేయవలెను. పొడి చెత్తను విక్రయించడానికి అన్ని గ్రామాల విఓ ల ద్వారా లేదా ప్రైవేట్ ఏజెన్సీలతో ఒప్పందం చేసుకోవాలి.ప్రతిరోజు పొడి మరియు తడి చెత్తను సేకరించి వాటిని తప్పనిసరిగా షెడ్డు కు తరలించవలెను. మండల పంచాయితీ అధికారులందరూ చెత్త సేకరణకు సంబంధించి ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శుల నుంచి నివేదిక తీసుకొని 3 రోజులకు మించి చెత్తను సేకరించని వారి గ్రామాల జాబితాను జిల్లా పంచాయతీ అధికారి కి తెలియజేయాలి.కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలు ఎస్.ఎల్.డబ్ల్యూ.ఎల్ షెడ్ల నిర్మాణానికి అంచనాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలి. మండల పంచాయతీ అధికారులు, అన్ని గ్రామ పంచాయతీలు కమ్యూనిటీ, మ్యాజిక్ సోక్పట్లను పూర్తి స్థాయిలో నిర్మించుటకు సంబంధించిన అంచనాల కోసం ప్రతిపాదనలను సమర్పించాలి. ప్రతి గ్రామంలో కనీసం 5 కమ్యూనిటీ సోక్పట్లను డ్రెయిన్ ఎండ్ పాయింట్ల వద్ద నిర్మించాలి. డిఎల్పీఓ,ఎంపీఓ లు రోజు, వారం, నెలవారీ ప్రాతిపదికన అన్ని గ్రామాల వ్యర్థాల సేకరణ వివరాల రిజిస్టర్లను తనిఖీ చేయవలెను. ప్రతినెలా మొదటి, మూడవ శుక్రవారాల్లో అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించవలెను. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేసి ఇంటి యజమానులకు మరియు దుకాణదారులకు జరిమానాలు విధించవలెను. గ్రామాల్లో ఎక్కడా కూడా నీరు నిలిచి ఉండకుండా కాలువల చివర కమ్యూనిటీ సోకపిట్ను నిర్మించాలి. తాగునీటికి సంబంధించి, పంపిణీ కోసం ఏదైనా కొత్త స్థానిక వనరును గుర్తించినట్లయితే, మిషన్ భగీరథ శాఖ సమన్వయంతో నీటి పరీక్షను తప్పనిసరిగా చేయాలి. ప్రతి కుటుంబం తప్పనిసరిగా ట్యాప్ను ఆన్/ ఆఫ్ చేసి ఉంచాలి, అన్ని వీట్ ట్యాప్ల తప్పనిసరిగా మూసివేయబడాలి %ఃడ% ఏవైనా లీకేజీలు గుర్తించబడితే వెంటనే మరమ్మతులు చేయాలి. తాగునీటి సరఫరాపై సమస్త మండల పంచాయతీ అధికారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శుల అందరితో ప్రతి శుక్రవారం సమావేశం నిర్వహించాలి. సమస్త పంచాయతీ కార్యదర్శులు ప్రతినెలా అన్ని గ్రామాల్లో వి. డబ్ల్యూ.ఎస్.సి సమావేశాలు నిర్వహిందాలి. అన్ని పౌర సేవలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి, పౌర సేవలకు సంబంధించి ఏవైనా తిరస్కరణలు చేయాల్సి వస్తే, స్పష్టమైన కారణాలను సమర్పించాలి. డీఎల్ పీఓ లు,ఎంపీఓలు పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తులలో కనీసం 10% దరఖాస్తులను యాదృచ్ఛిక తనిఖీ (ర్యాండం) చేయవలెను. ఉపాధి హామీకి సంబందించి, ప్రతి గ్రామ పంచాయతీ కనీసం 150% షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ఉండేలా చూసుకోవాలి.గత ఆర్థిక సంవత్సరాలలో ప్రారంభించిన అన్ని పనులను 100% పూర్తి చేయాలి. అన్ని గ్రామ పంచాయతీలలో కనీసం 65% వ్యవసాయ అనుబంధ పనులను గుర్తించాలి. ఉపాధి హామీ కూలీలందరికీ రూ.307 వేతనం పొందడానికి పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమన్వయం చేసుకోవాలి. సొంత భవనం లేని గ్రామ పంచాయతీలు స్థలాన్ని గుర్తించి, అంచనాల కోసం ప్రతిపాదనలను సమర్పించవలెను. పంచాయతీ కార్యదర్శులు అన్ని ఆర్థికేతర సామాజిక ఆడిట్ అభ్యంతరాలను ఒక వారంలోపు క్లియర్ చేసుకోవలెను. ప్రతి గ్రామ పంచాయతీలలో స్టాక్ ఫైల్లను నిర్వహించాలి. గ్రామ పంచాయతీ ఆదాయ వనరులైన ఇంటి పన్ను, నాన్-టాక్స్, జరిమానాలు, కంపోస్ట్ అమ్మకం ద్వారా సేకరించిన, మరేదైనా ఆదాయ నిధులను అట్టి గ్రామ పంచాయతీ యొక్క సాదారణ నిధికి (రూ. 10 అయిన కూడా) చలాన్ ద్వారా జమ చేసి, ఇరుసల్ నామా రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయవలెను. ఏవైనా అసంపూర్తిగా నిర్మించబడిన ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు ఉన్నచో సంబంధిత మండల పంచాయతీ అధికారులకు నివేదించవలెను. ఎవరైనా పంచాయతీ కార్యదర్శులు సెలవు తీసుకోవడానికి తలచిన యెడల అతను / ఆమె తప్పనిసరిగా ఎంపీడీఓ, ఎంపీఓ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి, లేకుంటే అది అబ్ స్కాండ్ గా పరిగణించబడుతుంది.కొంత మంది పంచాయతీ కార్యదర్శులు ప్రజలతో దురుసుగా మాట్లాడుతున్నట్లు దృష్టికి వచ్చింది కాబట్టి కార్యదర్శులందరూ ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆదేశించనైనది. గ్రామంలో ఏదైనా మరణ పింఛను కేసులు గుర్తించబడితే లేదా ఏదైనా కుటుంబం శాశ్వతంగా వలస వెళ్ళినచో, ప్రతి నెలా ఎంపీడీఓలకు వ్రాతపూర్వకంగా సమర్పించవలెను. గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఏవైనా కోర్టు కేసులు ఉన్నట్లయితే, త్వరితగతిన పరిష్కరిచుకోవలెను. పంచాయతీ కార్యదర్శులకు కానీ ఎవరైనా సిబ్బందికి కానీ ఏమైనా సమస్యలు/ ఫిర్యాదులు ఉంటే, ప్రతి నెల రెండవ మరియు నాల్గవ శుక్రవారాల్లో గ్రీవెన్స్ డే కి హాజరై తమ సమస్యలు తెలియపరచగలరు. పైన పేర్కొన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఆచరించుటకు ఆదేశించనైనది. తదుపరి డివిజనల్ పంచాయతీ అధికారి పెద్దపల్లి %ఃడ% మంథని పై తెలిపిన విధంగా గ్రామ - పంచాయతీలలో రోజు వారి కార్యక్రమాల అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సంజీవనిలో మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన

**సూర్య ఎండపల్లి**



సంజీవిని హాస్పిటల్లో ఆదివారం మేడి కవర్ కరీంనగర్ హాస్పిటల్ వారు సంయు క్తంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు కు అనూహ్య స్పందన వచ్చింది మండల ప్రజలు , హెల్త్ క్యాంపుకు వందలాది మంది తరలివచ్చి, 2డిగో ,బీపీ, షుగర్, ఈసీజీ, జి ఆర్ బి ఎస్, మొదలైన పలు రకాల పరీక్షలు ఉచిత వైద్య సేవలను అందుకొని సంతృప్తి వ్యక్తం చేశారనీ, మెగా హెల్త్ క్యాంపుకు అనుహే స్పందన వచ్చిందని, రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు తోడ్పడుతామని, సంజీవని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హాఫీజ్ లు తెలిపారు,

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో ఆదివారం సాయంత్రం వేముల వసంత్(27) అనే యువకుడు ఉరి వేసుకుని బలవణ్మరణానికి పాల్పడ్డాడు. మృతుని తండ్రి వేముల రవిశంకర్ ఓసీపీ-2 లో షావల్ ఆపరేటర్ కాగా టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నాడు. మృతుడు వసంత్ ఓసీపీ-2 ప్రాజెక్టు లో ఓబీ పనులు నిర్వహించే సీ-5 లో వొల్వో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

**సూర్య జూలపల్లి**



చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని శ్రీ చైతన్య మహిళ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. స్వర్ణ లత అన్నారు.మండల కేంద్రంలో జరుగుతున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతో పిల్లలు మానసింకంగా దృడంగా ఉండ టమే కాక పట్టుదల పెరుగుతుందని సూచించారు. నెల రోజులపాటు జరిగే క్యాంప్లో పిల్లలు క్రమశిక్షణతో నేర్చుకోవాలని మండలంలో వాలీబాల్ క్రీడా వల్ల చాలామంది పోలీసు ఉద్యోగాలు సాధించారు వాళ్ళను అదర్శ ంగా తీసుకొని మీరు కూడా భవిష్యత్ లో ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రు లకు మండలానికి మంచి పేరు తీసుకారావలని కోరారు. ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహిసున్న సీనియర్ వాలీబాల్ క్రీడాకారులను ఆమె అభినంది ంచారు..అనంతరం క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమ ంలో మల్లెతుల నర్సయ్య,పొన్నంనేని సంపత్ రావు, కోచ్ కుసి రాకేష్. వ్యాయామోపాధ్యాయులు బొమ్మనవేని సతీష్.ఆవుల రాజు,కొమ్మ సతీష్, సీనియర్ క్రీడాకారులు గీసా కేతన్.అనిల్ సృనిక్ తదితరులు పాల్గొన్నారు

## ఎడారిలో " ఉషోదయం" ఉషస్సులా....

### లక్ష్మీపూర్ లో అరుదైన దృశ్యం.. ఆసక్తిగా తిలకించిన గ్రామస్తులు..

**సూర్య రామడుగు**



ఈ దృశ్యాన్ని చూస్తే మీకు ఏమనిపిస్తుంది... అచ్చం ఎడారిలో ఒయాసిస్సులా ఉంది కదూ.... కానీ ఇది మీ అక్క దృశ్యం మాత్రం కాదు.. రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘామృతమై ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం నెలకొంది.. ఆకాశంలో ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు వెను వెంటనే జరిగిపోయి ఈ దృశ్యం ఆవిష్కృతమైంది.. దీంతో ఈ దృశ్యాన్ని లక్ష్మీపూర్ గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.. ఈ దృశ్యాన్ని ఆ సమ యంలో అటుగా వెళుతున్న సూర్య ప్రతినిధి తన కెమెరాలో దృశ్యాన్ని బంధించారు..

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**సూర్య మెట్పల్లి**



అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా ఎన్నికైనటు వంటి టీ యూ డబ్ల్యూ జే (ఐ జేయూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ,ఎం.డి స

## మాజీ సర్పంచ్ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ధర్మారం**

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల మాజీ సర్పంచ్ పూసుకూరు జితేందర్ రావుకు ఇటీవల ప్రమాద వశత్తు చేతికి గాయం కావడంతో ఆయనను ఆదివారం నాడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అయన వెంట మాజీ ఎం పి టీ సి లు మిట్టతిరుపతి తుమ్మల రాంబాబు ఎం డి రఫీ పెంచల రాజేశం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత ఆవుల వేణు ఆవుల శ్రీనివాస్ మల్లారెడ్డి మల్లేష్ నాయక్ రెగుల జితేందర్ తది తరులు పాల్గొన్నారు.